విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

బుధవారం 14 ఆగస్టు 2024 8 పేజీలు

రేపు గుడివాడకు సీఎం

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన ఖరారు అయినట్లు అధికారులు ఈ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ అధికారులను ఆదేశించారు. ఈ నెల 15న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుడివాడలో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించనున్న నేపథ్యంలో మంగళవారం ఆయన జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు, ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, ఇతర అధికారులతో కలిసి గుడివాడ పురపాలక సంఘం 24వ వార్డులోని తుమ్మల రామబ్రహ్మం మున్సిపల్ పార్క్‌లోని అన్న క్యాంటీన్‌ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. వివిధ శాఖల అధికారులతో సమావేశమై -మిగతా 2 లో ...

ప్రభుత్వాసుపత్రుల్లో
సిబ్బందిని పెంచాలి

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు సిబ్బందిని పెంచుకోవాల్సిన అవసరం ఉందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. 25 శాతం డాక్టర్ల కొరత ఉందని ప్రస్తుతం ప్రైమరీ హెల్త్ సెంటర్లలో 11 వేల మంది మాత్రమే డాక్టర్లు ఉన్నారని చెప్పారు. మంగళగిరి ఆటోనగర్‌లోని ఏపీఐఐసీ భవనంలో వైద్య ఆరోగ్య శాఖ రివ్యూ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్, ప్రిన్సిపల్ -మిగతా 2 లో ...

వరుస ప్రమాదాలు జరుగుతున్నా
పాలకులకు పట్టదా..

సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్

విశాలాంధ్ర-విజయవాడ: పరిటాల పవన్ గ్రానైట్స్ మెటల్ వర్క్స్ సంస్థలో జరిగిన ప్రమాదంలో అక్కడ పనిచేస్తున్న చిన్న కొమ్ముల గౌడ్ అనే కార్మికుడికి బండరాళ్లు తగిలి రెండు కాళ్ళు విరిగాయని, అతనికి మెరుగైన వైద్యం అందించాలని తగిన నష్టపరిహారం ఇవ్వాలని సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడ పటమటలోని రూప ఆర్థోపెడిక్ హాస్పటల్లో చికిత్స పొందుతున్న కొమ్ములు గౌడ్‌ని మంగళవారం ఆయన పరామర్శించారు. పవన్ గ్రానైట్స్ మెటల్ వర్క్స్ -మిగతా 2 లో ...

ఏఐటీయూసీ జాతీయ సమావేశాలను
జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పెదకాకాని : విశాఖ నగరంలో సెప్టెంబర్ 1, 2, 3 తేదీలలో జరిగే ఏఐటీయూసీ జాతీయ సమితి సమావేశాల గోడ పత్రికను మండల ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గత శతాబ్ద కాలంలో తీసుకున్న నిర్ణయాల వల్ల కేంద్ర ప్రభుత్వ సంస్థలైన రైల్వే, బీఎస్ఎన్ఎల్, విమానయానం వంటి సంస్థలను కొంతమేరకు ప్రైవేటీకరణ చేయడం జరిగిందని, ఆనాడు సీపీఐ, ఏఐటీయూసీ సంయుక్తంగా పోరాడి 33 మంది యువజన విద్యార్థుల బలిదానములతో సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమను కూడా ప్రైవేటీకరణ చేయపూనుకున్న -మిగతా 2 లో ...

శారదాకాలనీకి
రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించండి

తూర్పు ఎమ్మెల్యేను కోరిన కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు తూర్పు నియోజకవర్గ పరిధిలోని శారదాకాలనీకి రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి కోరారు. ఈ మేరకు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అహ్మద్‌ను ఆయన కార్యాలయంలో శారదకాలనీ వాసులతో మంగళవారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కోట మాల్యాద్రి మాట్లాడుతూ 2019 ఎన్నికల సమయంలో -మిగతా 2 లో ...

నందిగామలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా గాంధీ సెంటర్లో మంగళవారం 150 అడుగుల జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. 4

6

రోడ్డు నిర్మాణల్లో నూతన టెక్నాలజీని వాడాలని, ఒకప్పుడు ఏపీ, తెలంగాణలో జరిగిన అభివృద్ధిని చూసి ఇతర రాష్ట్రాలు కాపీ కొట్టేవని, తిరిగి ఆ రోజులు రావాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.

జీవో 84తో మున్సిపల్ ఉపాధ్యాయులకు అన్యాయం : ఎస్టీయూ-8

20 నుండి ఇంటింటి ఓటర్ల జాబితా



విశాలాంధ్ర-గుడివాడ : ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం 2025లో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి అక్టోబర్ 18వ తేదీ వరకు బూతు స్థాయి అధికారులచే ఇంటింటి ఓటర్ల జాబితా పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ ద్వార తెలిపినట్లు జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ తెలిపారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రాష్ట్రవ్యాప్తంగా జిల్లా ఎన్నికల అధికారులతో ఓటర్ల జాబితా -మిగతా 2 లో ...

(మొదటి పేజీ తరువాయి)

రేపు గుడివాడకు సీఎం

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. ఎన్టీఆర్ స్టేడియంలో హెలిప్యాడ్ నిర్వహణ బాధ్యతలు మచిలీపట్నం ఆర్డీవో, అన్న క్యాంటీన్ వద్ద ఏర్పాట్లు, క్యాంటీన్‌కు ఆహారం సిద్ధం చేయడంలో అక్షయపాత్ర సంస్థ ప్రతినిధులతో సమన్వయంకు గుడివాడ మున్సిపల్ కమిషనర్, ప్రజా వేదిక ఏర్పాట్లు, డ్యూటీ, మీడియా పాసుల జారీ గుడివాడ ఆర్డీవోకు అప్పగించారు. మధ్యాహ్నం 12:30కు ఎన్టీఆర్ స్టేడియంలోని హెలిప్యాడ్ ద్వార సియం గుడివాడ రావడం జరుగుతుందన్నారు. రామబ్రహ్మం మున్సిపల్ పార్కులోని అన్నా క్యాంటీన్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 1:40కు సిఎం చంద్రబాబు పర్యటన ముగించుకుని హెలిప్యాడ్ ద్వార తిరిగి వెళ్లాడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీపి గంగాధరరావు ఐ ఎస్ డబ్ల్యు డిఎస్‌పి రాంబాబు, ఏఎస్‌పి ప్రసాద్, గుడివాడ డిఎస్పి శ్రీకాంత్, గుడివాడ ఆర్డిఓ పి.పద్మావతి, మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు, పెడన, తాడిగడప మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, బాలసుబ్రమణ్యం, వెంకటేశ్వరరావు, వెంకటరామయ్య, వెంకటేశ్వరరావు, ఆర్‌అండ్‌బి ఈఈ శ్రీనివాసరావు, డిపిఓ నాగేశ్వర నాయక్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ సతీష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రుల్లో సిబ్బందిని పెంచాలి

సెక్రెటరీ కృష్ణబాబు తదితర వైద్య అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో వారసత్వంగా కొనసాగుతున్న అనేక సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో సిబ్బంది కొరత కారణంగా రోగులకు మెరుగైన సేవలు అందించలేకపోతున్నారని అన్నారు. ప్రముఖ నగరాలలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులు శిథిలావస్థకు చేరిన ఎలాంటి మరమత్తులు చేయలేదని, ఉచితంగా ఏర్పాటు చేసిన మహాప్రస్థాన వాహనాలను మెరుగుపరచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. కడప లాంటి నగరాలలో దూరంగా ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులకు రోగులు ఇబ్బందిపడకుండా బస్సులను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని అన్నారు.

వరుస ప్రమాదాలు జరుగుతున్నా పాలకులకు పట్టదా...!

యాజమాన్యం కార్మికుడికి మెరుగైన వైద్యం అందించకుండా సర్జరీ చేసి ఆరోగ్య శ్రీ జనరల్ వార్డులో పెట్టడం క్రషర్ యాజమాన్య నిర్లక్ష్య వైఖరి కి అద్దం పడుతుందని అన్నారు. వెంటనే ప్రభుత్వ ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని యాజమాన్యం మెరుగైన వైద్యం అందించేటట్లు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పవన్ గ్రానైట్స్ మెటల్ వర్క్స్‌లో గత ఐదేళ్లుగా ఒరిస్సాకి చెందిన చిన్న కొమ్ముల గౌడ్ పని చేస్తున్నాడని తెలిపారు. అక్కడ పనిచేస్తున్న కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ తదితర చట్టాలు యాజమాన్యం అమలు చేయడం లేదనీ ప్రభుత్వాలు కార్మికుల గురించి పట్టించుకోవడం లేదన్నారు. 26 రోజుల ముందు ఇదే యజమానికి చెందిన క్వారీలో యాజమాన్య నిర్లక్ష్యం వలన తీవ్ర ప్రమాదం జరిగి ముగ్గురు కార్మికులు చనిపోయారనీ చెప్పారు. వారికి అరకొర పరిహారం ఇచ్చి చేతులు దులుపుకున్న యాజమాన్యం, ముగ్గురు కార్మికులు బలైనా, తగిన భద్రతా చర్యలు తీసుకోకపోవటంతో మరోసారి ప్రమాదం జరిగిందన్నారు. యాజమాన్యం నైతిక బాధ్యత వహించాలనీ, పవన్ గ్రానైట్స్ మెటల్ వర్క్స్‌లో ప్రమాదంపై జిల్లాస్థాయి అధికారులతో సమీక్ష చేసి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంబంధిత అధికారులు దున్నపోతు మీద వాన కురిసిన చందాన వ్యవహరించడంతో మరల అదే క్వారీలో ఈ ప్రమాదం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు జోక్యం చేసుకొని వరుస ఘటనలకు ప్రమాదాలకు కారణమైన పవన్ క్రషర్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, క్వారీలు, పవన్ గ్రానైట్స్ మెటల్ వర్క్స్‌లో వరుస ప్రమాదాలపై సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పరుచూరి రాజేంద్ర బాబు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు లంకా గోవిందరాజులు, షేక్ సుభాని, ఏఐటీయూసీ నాయకులు తెడ్డు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

శారదాకాలనీకి రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించండి

పాదయాత్రలో భాగంగా నారా చంద్రబాబు నాయుడు శారదాకాలనీకి విచ్చేశారని, ఆ సందర్భంలో తాము అధికారంలోకి రాగానే రిజిస్ట్రేషన్ అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారని గుర్తుచేశారు. నేడు తెలుగుదేశం నాయకత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఆనాడు కాలనీవాసులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. శారదాకాలనీకి రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించడం వలన లబ్ధిదారులతో పాటు ప్రభుత్వానికి పన్నుల ద్వారా ఆదాయం పెరుగుతుందని తెలిపారు. బ్యాంకులలో రుణ సౌకర్యానికి, ఇండ్ల పునర్నిర్మాణానికి కాలనీవాసులకు ఆర్థిక వెసులుబాటుకు అవకాశం ఉంటుందని వెల్లడించారు. మీరు తక్షణమే స్పందించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి సమస్యను తీసుకువెళ్లి శారదాకాలనీకి రిజిస్ట్రేషన్ సౌకర్యాన్ని కల్పించాలని ఎమ్మెల్యేను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే రిజిస్ట్రేషన్‌తో పాటు కాలనీలో ఉన్న సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కాలనీవాసులు ఎం.లక్ష్మయ్య, కె.సుబ్బయ్య, సీహెచ్ వెంకటేశ్వర్లు, జి.మాల్యాద్రి, సీహెచ్ విజయ్ కుమార్, దుర్గయ్య, ఈశ్వరరావు, కె.వెంకటేశ్వరరావు, తిరుమలరెడ్డి, సుందర్ రావు తదితరులు ఉన్నారు.

ఏఐటీయూసీ జాతీయ సమావేశాలు జయప్రదం చేయండి

ప్రభుత్వం బడా పారిశ్రామికవేత్తలైన అదానీ, అంబానీ లాంటి వాళ్లకు లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వ సంస్థలను దారాదత్తం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ వల్ల ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ సుమారు లక్ష మంది జీవనం కొనసాగిస్తున్నారని, అటువంటి ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వం తరఫున గనులు కేటాయించి లాభాల బాటలో నడిచేందుకు సహాయ సహకారాలు అందించాల్సింది పోయి ప్రైవేటీకరణ జపం చేయటం సమంజసం కాదన్నారు. దశాబ్దాల కాలంగా కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం తిరిగి అమలు చేయాలని, ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్‌లో జరిగే జాతీయ సమితి సమావేశాలలో జాతీయ సమితి నిర్ణయాలు తీసుకొని పోరాట కార్యక్రమాలు నిర్ణయించేందుకు వీలుగా సెప్టెంబర్ 3వ తేదీన జరిగే కార్మిక ప్రదర్శనలో గుంటూరు జిల్లా నుంచి సంఘటిత, అసంఘటిత కార్మికులు వేలాదిగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాటిబండ్ల దేవిడ్‌రాజు, రామిశెట్టి శ్రీనివాసరావు, బాసిదు, బట్టు నాగేశ్వరరావు, మోహన్‌రావు, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

20 నుండి ఇంటింటి ఓటర్ల జాబితా

తయారీపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం 2025లో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి అక్టోబర్ 18వ తేదీ వరకు బూత్ స్థాయి అధికారులచే ఇంటింటి ఓటర్ల జాబితా పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ కూడా చేపట్టాలన్నారు. అక్టోబర్ 19వ తేదీ నుండి 28వ తేదీ వరకు ముసాయిదా ఓటర్ల జాబితా తయారు చేయాలన్నారు. వచ్చే సంవత్సరం జనవరి 1వ తేదీన అర్హత ప్రామాణికంగా 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులను కొత్త ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. అక్టోబర్ 29వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించాల న్నారు. నవంబర్ 28వ తేదీ వరకు ఓటర్ల జాబితాపై ఏమైనా అభ్యంతరాలు గాని, ఫారం 6,7,8 క్లెయిములను గాని స్వీకరించాలన్నారు. వచ్చే జనవరి 1వ తేదీన జాబితాను పరిశీలించుకుని 6వ తేదీన చివరి ఓటర్ల జాబితాను ప్రచురించాల న్నారు. ఓటరు నమోదు చేసే అధికారులు (ఈఆర్‌వోలు) ఏఈఆర్ఓ లకు ఓటర్ల నమోదుపై శిక్షణ తరగతులు నిర్వహించాలన్నారు. కృష్ణ -గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గం వచ్చే సంవత్సరం మార్చి 29 తేదీతో కాలపరిమితి ముగియనున్నందున ఆ ఎన్నికకు సంబంధించి తాజా ఓటర్ల జాబితా కూడా షెడ్యూల్ ప్రకారం తయారు చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో గుడివాడ ఆర్ డి ఓ పద్మావతి మున్సిపల్ కమిషనర్ జి .బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

దాతల సహకారం మరువలేనిదని

విశాలాంధ్ర-పెదపారు పూడి : పెదపారుపూడి శాఖ గ్రంథాలయానికి వాటర్ డిస్పెన్సర్ బహుకరణ పెదపారుపూడి మండల మాజీ యంపిపి కాజ విజయలక్ష్మి జ్ఞాపకార్థం వారి కుమారుడు కాజ వెంకట లక్ష్మీ ప్రసాద్ వోల్టాస్ వాటర్ డిస్పెన్సర్ ను పెదపారుపూడి శాఖా గ్రంథాలయానికి బహుకరించారు. సమాజానికి ఉపయోగపడే సంస్థలకు దాతలు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. గ్రంథాలయ పాఠకులు కోసం వాటర్ డిస్పెన్సర్ ను బహుకరించినందుకు గ్రంథలయ పాలకురాలు యంవియస్ లక్ష్మీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలడుగు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీని సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-కంచికచర్ల: ఉపాధి హామీ పథకాన్ని అందరూ సద్వినియోగపరచు కొని గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని డ్వామా పిడి జె సునీత తెలిపారు. కంచికచర్ల మండలంలో 16వ విడత సామాజిక తనిఖీలో భాగంగా ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పంచాయతీ రాజ్ బిల్డింగులు రోడ్లు,ఆర్డబ్ల్యుఎస్ రోడ్లు, పెన్షన్లు, పనుల పనితీరు, వేతనాల చెల్లింపు పై మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రజా వేదికలో సామాజిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డ్వామా పిడి ప్రొసీడింగ్ ఆఫీసర్ జే సునీత మాట్లాడుతూ సిబ్బంది,పనుల నాణ్యత, మస్టర్ విషయంలో బాధ్యత గా వ్యవహరించాలని కోరారు.మొక్కల నిర్వహణ గురించి మాట్లాడుతూ చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారిణి విజయలక్ష్మి, క్వాలిటీ కంట్రోల్ అధికారి నాగిరెడ్డి,ఇన్చార్జి ఎంపీడీవో బాలశంకరరావు,సామాజిక తనిఖీ అధికారి సూర్యనారాయణ, సోషల్ ఆడిట్ డిఆర్పీలు,ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

నాటక రచయిత పల్లెటి కులశేఖర్‌కు నివాళులు

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : నాటక రంగ ప్రముఖ రచయిత, నంది అవార్డుల గ్రహీత పల్లెటి లక్ష్మీ కులశేఖర్ (70) మృతికి కళా సంస్థల ప్రతినిధులు పలువురు వారి వారి సంతాపాన్ని తెలిపి, నివాళులర్పించారు. మంగళవారం సాయంత్రం గాంధీనగరంలోని ప్రిన్స్ మీడియా ప్రాంగణంలో లక్ష్మీ కులశేఖర్ సంతాప సభ జరిగింది. ఆయన లేని లోటు రంగస్థల రంగానికి, సాహితీ రంగానికి తీరనిదని అన్నారు.

16న ఎస్సీ వర్గీకరణ తీర్పునకు వ్యతిరేకంగా భేటీ- పొంగులేటి

విశాలాంధ్ర-గుడివాడ : సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన తీర్పుపై గుడివాడ నియోజవర్గంలోని దళితులు ఈ నెల 16న జరిగే మాలల భేటీని విజయ వంతం చేయాలని ఆదిమాద్ర జిల్లా అధ్యక్షుడు పొంగులేటి జయరాజు, దళిత నాయకుడు దారం ఉపేంద్రలు తెలిపారు. మంగళవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని అంబేద్కర్ భవనంలో పొంగులేటి జయరాజు, దారం ఉపేంద్రలు మాట్లాడుతూ ఎస్సీవర్గీకరణ వల్ల మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టాడమేన్నారు. ఈ నెల 16న అంబేద్కర్ భవనంలో ఎస్సీ వర్గీకరణను వేతిరేకిస్తు మాలల బేటి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సింగవరపు రాంబాబు, యార్రమాల వీరాస్వామి, నత్త రవికుమార్,తదితరులు పాల్గొన్నారు.

అక్షయపాత్ర సభ్యులతో ఎమ్మెల్యే వెనిగండ్ల బేటి

విశాలాంధ్ర-గుడివాడ : గుడివాడ ప్రాంతంలో ఉన్న అక్షయపాత్ర ద్వారా అందిస్తున్న సేవలను ఫౌండేషన్ ఏపి వైస్ చైర్మన్ విలాస్‌విగ్రహదాస, రఘునందన దాసలు ఎమ్మెల్యే రాముతో భేటి అయ్యారు. మంగళవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని ఎమ్మెల్యే వెనిగండ్ల స్వగృహంలో హరే కృష్ణ మూమెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఏపి ప్రతినిధులతో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము మాట్లాడుతూ ఫౌండేషన్ వంటశాలల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.మనిషిలో ఆలోచన శక్తిని పెంపొందించేలా అక్షయపాత్ర, హరే కృష్ణ మూమెంట్ ఫౌండేషన్ ద్వారా నిత్యం లక్షలాదిమందికి శుచికరమైన ఆహారాన్ని అందిస్తూ చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

రమేష్ హాస్పిటల్స్ 36వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-విజయవాడ ఎడ్యుకేషన్ : రమేష్ హాస్పిటల్ 36 వార్షికోత్సవ వేడుకలు నగరంలోని ఒక హోటల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ బాబు మాట్లాడుతూ1988 ఆగస్టు 15, విజయవాడ నగర వైద్య చరిత్రలో ఒక నూతన అధ్యాయం ప్రారంభమయిందన్నారు. భారతదేశ రాజధాని ఢిల్లీలోని ప్రతిష్టాకరమైన ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) లో సీనియర్ రెసిడెంట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పోతినేని రమేష్ బాబు విజయవాడ నగరంలో, గుండె సమస్యలకు ఒక ప్రత్యేకమైన హాస్పిటల్ నెలకొల్పాలనే సత్సంకల్పంతో 6 పడకలతో ప్రారంభించిన చిన్నపాటి హాస్పిటల్ 36 సంవత్సరాలు పూర్తిచేసుకొని 37వ సంవత్సరంలోకి అడుగు పెడుతోందన్నారు. 1996 వ సంవత్సరములో కోల్‌కతా, చెన్నై, హైదరాబాద్, నాగపూర్ మధ్య ప్రాంతంలో విజయవాడలో అప్పటి రాష్ట్రపతి శ్రీ శంకర్ దయాళ్ శర్మ గారిచే క్యాత్ ల్యాబ్ ప్రారంభింపచేసి దేశ ఆరోగ్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. రమేష్ హాస్పిటల్స్ అంతర్జాతీయ మరియు దేశీయ నాణ్యతా ప్రమాణాల సంస్థలైన జేసీఐ, ఎన్.ఏ.బి.హెచ్, ఎన్.ఏ.బి.ఎల్, ఫార్మా డి క్వాలిటీ వంటి సంస్థలు నిర్దేశించిన ప్రామాణికాలను పాటిస్తూ నాణ్యమైన వైద్య సేవలను ఈ ప్రాంత ప్రజలకు అందించడంలో ఎల్లప్పుడు ముందంజలోనే ఉందన్నారు. ఈ సమావేశంలో రమేష్ హాస్పిటల్స్ ఛైర్మన్ ఎం.ఎస్.రామ్మోహనరావు, మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ డాక్టర్ ఎం.సి.దాస్, డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మమత రాయపాటి, డైరెక్టర్లు మైనేని కళ్యాణ్, మధుస్మిత, పోతినేని రాజా నిషాంత్, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ పి.శ్రీనివాసరావు, క్లస్టర్ మార్కెటింగ్ హెడ్ డాక్టర్ కార్తీక్, యూనిట్ హెడ్స్ డాక్టర్ సుదర్శన్, డాక్టర్ నాదెళ్ల గిరి, డాక్టర్ నల్లూరి నితిన్ పాల్గొన్నారు.

నగరంలో 'హర్‌ఘర్ తిరంగా ర్యాలీ'

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : స్థానిక ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్, ఎన్టీఆర్ జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా 500 మంది విద్యార్థులు, నగర ప్రముఖులు 125 అడుగుల భారీ జాతీయ పతాకంతో ఎస్ఆర్ఆర్ కళాశాల నుంచి బీఎస్ఎన్ఎల్ జంక్షన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీని ప్రముఖ వైద్యులు, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ సమరం జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శైలజ, ఎన్టీఆర్ జిల్లా యువజన సర్వీసుల శాఖ మేనేజర్ సుబ్బారావు, ఏపీ రెసిడెన్షియల్ ఉమెన్స్ కాలేజ్ ఎన్ఎస్ఎస్పీవో లావణ్య, యువజనుల శాఖ సూపర్డెంట్ శ్రీనివాసరావు, ఫీల్డ్ ఆఫీసర్ అభిజ్ఞాన్ నెహ్రూ, యువజన కేంద్రం అధికారి రాము, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ వినోద్‌కుమార్, ఎస్ఆర్ఆర్ కళాశాల, ఏపీ రెసిడెన్షియల్ ఉమెన్స్ కాలేజ్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యతకు ప్రతి రూపం హర్‌ఘర్ తిరంగ్

జాతీయ సమైక్యతకు ప్రతి రూపమైన హర్‌ఘర్ తిరంగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జీ.సృజన తెలిపారు. హర్‌ఘర్ తిరంగ్ ప్రచార కార్యక్రమంలో భాగంగా స్థానిక కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సంతకాల కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని సంతకం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జాతీయ సమగ్రతను, సమైక్యతను కాపాడటం దేశ పౌరులుగా మనందరి బాధ్యతన్నారు. అజాతీకా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్‌ఘర్ తిరంగ్ కార్యక్రమాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించటం జరుగుతుందన్నారు. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరూ తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. జాతీయ పతాకం ఔన్నత్యాన్ని, ప్రాదాన్యాన్ని చాటిచెప్పేందుకు, ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెపొందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవటం మనందరి బాద్యతని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో శ్రీనివాసరావు, నగర పాలక సంస్థ అదనపు కమిషనర్లు డా.మహేష్, సత్యవతి, పౌర సరపరాల డీఎం వెంకటేశ్వర్లు, కలక్టరేట్ ఏవో శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

20 నుంచి ఇంటింటి ఓటరు జాబితా

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ప్రత్యేక సంక్షిప్త ఓటర్ల జాబితా తయారీలో భాగంగా ఈనెల 20 నుంచి బీఎల్వోలు ఇంటింటి ఓటరు జాబితా తయారీకి సిద్దంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ డా.జీ.సృజన తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రధాన కార్యదర్శి వివేక్ యాదవ్ మంగళవారం నిర్వహించిన వీడియా కాన్ఫరెన్సులో స్థానిక కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉత్వర్వులు మేరకు అక్టోబర్ 19వ తేదీ నుంచి 28 వరకు దరఖాస్తుల పరిశీలన, అక్టోబర్ 29వ తేదీన సంక్షిప్త యుసాయిదా ఓటర్ల జాబితా రూపొందించటం జరుగుతుందని తెలిపారు. సెప్టెంబర్ 29 నుంచి నవంబర్ 28వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించటం, అవగాహన సదస్సులు నిర్వహించటం, డిసెంబర్ 24వ తేదీలోగా అభ్యంతరాలపై వచ్చిన దరఖాస్తుల పరిశీలన, పరిష్కార కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ వీడియో కాన్షరెన్సులో డీఆర్వో శ్రీనివాసరావు, ఎలక్షన్ సెల్ సూపరిన్‌టెన్‌డెంట్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

సరుకుల్లో నాణ్యత ఉండాలి : డీఎస్ఓ

విశాలాంధ్ర బ్యూరో-మచిలీపట్నం : స్థానిక రైతుబజార్లో మంగళవారం డీఎస్ఓ వి. పార్వతి ప్రత్యేక కౌంటర్‌ను తనిఖీ చేసారు. తక్కువ ధరకు ప్రభుత్వం అందిస్తున్న కందిపప్పు, రారైస్, స్టీమ్ రైస్ విక్రయాలు విక్రయిస్తున్న సరుకుల నాణ్యత పరిశీలించి, ప్రభుత్వం నిర్ధేశించిన ధరలకే విక్రయించాలని సూచించారు. వినియోగదారులు తమ అభిప్రాయాలను తెలిపారు.

విద్యార్థులు క్రమశిక్షణలో చదివితే ఉన్నత స్థాయికి

విశాలాంధ్ర-గన్నవరం : ప్రతి ఒక్క విద్యార్థి క్రమ శిక్షణ తో విద్య అభ్యశించి ఉన్నత మైన స్థానానికి ఎదగాలని ప్రముఖ న్యాయవాది కలపాల వెంకట రమణ అన్నారు. కె.వి.ఆర్ స్పోర్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కె. వి.ఆర్ కిషోర్ జన్మదినం సందర్భంగా గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు 100మందికి మంగళవారం బస్‌పాస్‌ను రమణ అందజేశారు. పాఠశాల ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయురాలు మోహిని కృష్ణ కుమారి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం లో రోటరీ క్లబ్ అధ్యక్షులు టియస్ఆర్‌కె ప్రసాద్,కె.వి.ఆర్ కిషోర్, యువ నాయకులు నిడమర్తి బుజ్జరావు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు చిల్లపల్లి శ్రీనివాసరావు,వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు, షేక్ మీరా సాహెబ్, వాకర్స్ సభ్యులు ఆలీ, చెన్న కేశవరావు ఆర్.టి.సి సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులకు కిషోర్ జన్మదినం చాకోలెట్లు, బిస్కెట్లు రమణ అందజేశారు.

ప్రభుత్వాసుపత్రిలో న్యాయ విజ్ఞాన సదస్సు

విశాలాంధ్ర-జగ్గయ్యపేట : మండల లీగల్ సర్వీస్ అథారిటీ జగ్గయ్యపేట ఆధ్వర్యంలో హైకోర్టు వారి ఉత్తర్వులు మేరకు జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రిలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిధిగా పాల్గొన్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి యం. శోబారాణి మాట్లాడుతూ ప్రజలు వ్యక్తిగత శుభ్రత పాటించాలని, వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ వేడి నీటిని తాగాలని, వికలాంగులకు వారి హక్కుల గురించి తెలియజేయడం జరిగినది, ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు, ట్రెజరర్ మెట్టెల ఆంజనేయులు, న్యాయవాది దాసరి నాగేశ్వరావు, మన్నెం మురళి, తదితరులు పాల్గొన్నారు.

అధికారులను కలిసిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-పెదపారుపూడి : తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మాసిముక్కు రాంబాబు మండలంలో బాధ్యతలు స్వీకరించిన తహసిల్దార్ రంగారావు, ఎస్ఐ ప్రవీణ్ కుమార్ రెడ్డిలను తమ తమ కార్యాలయాలలో పుష్పగుచ్చాలు, శాలువాలతో మర్యాదపూర్వకంగా మంగళవారం సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దానబోయిన వెంకటనారాయణ రాజేష్, కిషోర్, చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలపరిషత్తు సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట మండలపరిషత్తు సర్వసభ్య సమావేశం ఈనెల 14వ తేదీన జరుగుతుందని మండలపరిషత్తు అధికారులు తెలిపారు. ఉదయం 10.30గంటలకు స్థానిక మండలపరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి అధ్యక్షతన ఈ సమావేశం ఉంటుందన్నారు. సభ్యులు, వివిధ గ్రామాల సర్పంచులు, అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా సమావేశానికి హాజరు కావాలని సూచించారు.

జావా 42 'ది' ఆన్సర్

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : జావా యెజ్డి మోటర్సైకిల్స్, 2024 జావా 42ను సగర్వంగా ఆవిష్కరించిందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జావా యెజ్డీ మోటర్సైకిల్స్ సహ వ్యవస్థాపకుడు అనుపమ్ తరేజా మాట్లాడుతూ 2024 జావా 42 విప్లవాత్మక అప్గ్రేడ్లతో ధర పనితీరును పునర్నిర్వచించిందని కొత్త 294 సిసి జె-పాంథర్ లిక్విడ్ కూల్డ్ ఇంజన్ 27.32 పీఎస్ 26.84 ఎన్ఎం డెలివరీ చేస్తుందన్నారు. ఇది శుద్ధి చేయబడిన ఎన్ విహెచ్ స్థాయిలు, గేర్-ఆధారిత డ్రోబల్ మ్యాపింగ్ సున్నితమైన మార్పులను కలిగి ఉందన్నారు. మెరుగైన గ్రౌండ్ క్లియరెన్స్ రీట్యూన్డ్ సస్పెన్షన్, మెరుగైన సీటు బెస్ట్-ఇన్- క్లాస్ బ్రేకింగ్ తో, సవారీ డైనమిక్స్, సౌలభ్యం భద్రతలో కొత్త బెంచ్ మార్క్‌న్ను ఈ 42 ఏర్పాటు చేయనుందని తెలిపారు. ఇంజినీరింగ్కు సంబంధించి సంపూర్ణ విధానానికి నిదర్శనం ఈ 2024 జావా 42 మోటర్సైకిల్ " అన్నారు. ధర-పనితీరు పరిపూర్ణత కోసం మా అన్వేషణలో మేము అద్భుతమైన పనితీరు, అందమైన డిజైన్ మరియు ఖచ్చితమైన ఇంజనీరింగ్ కు నిదర్శనం నియో క్లాసిక్ 2024 జావా 42 అని తెలిపారు. ఇది కేవలం గతానికి త్రోబ్యాక్ లేదా భవిష్యత్తుకు ఆమోదం మాత్రమే కాదు ఇది మేము మొదటి నుండి ఊహించిన విధంగానే ఖచ్చితమైన నియో క్లాసిక్, వివేకవంతులైన రైడర్ కోసం రూపొందించబడిందని తెలిపారు. 2024 జావా 42 స్టైల్తో రాజీపడకుండా పనితీరును కోరుకునే కొత్త తరం రైడర్లతో మాట్లాడుతుంది. విస్తరించిన పాలెట్ ఇప్పుడు మాటీ మరియు గ్లోస్ ఎంపికలను కలిగి ఉన్న 14 అద్భుతమైన రంగుల అవకాశాలు అందిస్తుందన్నారు,.

చల్లపల్లి ఎంపీడీవోగా చినరాట్నాలు

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి ఎంపీడీవోగా చినరాట్నాలు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో బదిలీపై వెళ్లిన ఆయన తిరిగి చల్లపల్లి ఎంపీడీవోగా వచ్చారు. చల్లపల్లిలో పనిచేసిన ఎంపీడీవో నాగలక్ష్మి తిరిగి బదిలీపై పూర్వపు స్థానానికి వెళ్లిపోయారు. మంగళవారం బాధ్యతలు చేపట్టిన చినరాట్నాలుకు ఈవోఆర్డీ బూరేపల్లి అశోక్కుమార్, కార్యదర్శులు పివి.మాధవేంద్రరావు, సుబ్బారావు, కార్యాలయ అధికారులు.. సిబ్బంది, పంచాయతీల సిబ్బంది స్వాగతం పలికారు.

విజయవాడలో సెక్షన్ 163 అమలు

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): విజయవాడ పోలీస్ కమిషరేట్ పరిధిలో సెక్షన్ 163 అమలు చేసినట్లు ఎన్టీఆర్ జిల్లా సీపీ, మెట్రోపాలిటన్ ప్రాంత అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఎస్వీ. రాజశేఖరబాబు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 13వతేదీ నుంచి అక్టోబర్ 10వతేదీ వరకు సెక్షన్ 163 అమలులో ఉంటుందన్నారు. శాంతి భద్రతల కు విఘాతం కలుగకుండా ఉండేందుకు అలాగే ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా పోలీస్ కమిషనరేట్ పరిధిలో సెక్షన్ 163 భారతీయ నాగరిక సురక్ష సహిత కింద నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లు ప్రకటించారు.

ప్రకటన

మా క్లయింటు అయిన **ఆరుమళ్ళ అచ్యుతరెడ్డి గారి భార్య హేమ,** వీరపనేని గూడెం, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా వారి సంజాయిషీ పొంది ఏమనగా...

మా క్లయింట్ జిరాక్స్ తీయించటానికి గన్నవరం వచ్చి ఒరిజినల్ డాక్యుమెంట్స్ 1. Doc.2853/2021, Doc. No.1921/2020, D No.2053/2019, Doc No.2052/2019, D.No.7200/18, Doc No.6492/2018, Doc No.6491/2018, D.No.7736/2017, D.No. 3211/2017, Doc No. 3210/2017, Doc No.8391/2015, Doc No.1131/2015, Doc. No. 430/2015, Doc No.3474/2014, D.No.8480/2011, D.No.7679/2011, D.No.415/2005, D.No.705/2004 పై డాక్యుమెంట్స్ అన్నియూ కూడా గన్నవరం సబ్ రిజిస్ట్రార్ వారి యిలాకా అయి ఉన్నది.

పై డాక్యుమెంట్స్ ఉన్న బ్యాగ్ గన్నవరం వీరపనేని గూడెం బస్‌స్టాప్ వద్ద పోయినది. ఎవరికైనా దొరికిన యెడల సదరు బ్యాగ్‌ను మా క్లయింటుకు అందజేయగలరు. తగిన పారితోషకం ఇవ్వబడును.

మా క్లయింటు అడ్రసు : ఆరుమళ్ళ హేమ, భర్త అచ్యుతరెడ్డి, డోర్ నెం. 3-72, వీరపనేని గూడెం, సెల్ : 9390315739.

ఎన్. శ్రీనివాసరావు, అడ్వకేట్,
38-1-22, అమెరికన్ హాస్పటల్ రోడ్డు,
ఇందిరా టవర్స్ కాంప్లెక్స్, గవర్నరుపేట,
విజయవాడ-2. సెల్ : 9490291765

IN THE COURT OF THE HON'BLE XII ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA
E.P.No.2327/2019 IN A.O.P. No. 403/2014

Between:
M/s. Shriram Transport Finance Co. Ltd.,
Rep. by its Authorized Signatory...
DHR/Claimant

Vs
1. Gurram Chitti Babu
2. Naga Kumar Velamati

... JDRs / Respondents

NOTICE TO JDR / RESPONDENT

JDR 1 : Gurram Chitti Babu, S/o. Benarji, D.No. 3-36, Prasadam padu, Vijayawada Rural - 521108

JDR 2 : Naga Kumar Velamati, S/o. Kashivishwanadh, D.No. 6-178, Prathiba School area, Prasadam padu, Vijayawada Rural - 521108.

Take notice that the above Execution Petition filed by the DHR / Climant praying orders against JDR 1 & 2. The same is posted to 16-08-2024 for your appearance on that day you should attend the court in person or through an advocate at 10.30 A.M. failing which the matter will be decided in your absence by the Hon'ble court.

(BY ORDER OF THE HON'BLE COURT)

K. Naga Sridhar, Advocate
D.No. 30-19-6, Chaparala Vari Street,
Seetharampuram, Vijayawada - 520002
Cell No. 772342345

ప్రకటన

నా క్లయింట్ **ముప్పవరపు వెంకట్, తండ్రి మన్మధరావు,** నివాసము యనమలకుదురు, పెనమలూరు మండలం, కృష్ణాజిల్లా, ప్రస్తుతం కెనడా వారి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా..

నా క్లయింట్ అయిన **ముప్పవరపు వెంకట్‌గారు,** వారి తాలూకు ఆస్తులకు సంబంధించి, యావత్తు వ్యవహారములు నిర్వహించుటకుగాను వారి తండ్రిగారైన **ముప్పవరపు మన్మధరావు గారి** పేరుతో **10-07-2013వ** తేదీన జనరల్ పవర్ ఆఫ్ అటార్నీని వ్రాయించి కెనడాలో నోటరీ చేయించిన దర్మిలా, విజయవాడ ఈస్ట్ జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో ఇండియన్ స్టాంపు యాక్టు ప్రకారము ఎండార్స్‌మెంట్ **నెం.జి1/817/2013గా, ది. 5-8-2013వ** తేదీన రెగ్యులరైజేషన్ పొందియున్నారు. ఇట్టిస్థితిలో నా క్లయింట్ వారికి సంబంధించిన యావత్తు వ్యవహారములు వారే స్వయముగా ఉండి నిర్వహించుకొనుటకు నిర్ణయించుకుని, వారి తండ్రిగారైన ముప్పవరపు మన్మధరావు గారికి ఇచ్చిన జనరల్ పవరాఫ్ అటార్నీని మరియు అందు ఉదహరించిన యావత్తు వ్యవహారములు రద్దుపరుచుకొనుటకు **ది. 2-5-2024వ** అఫిడవిట్ (డిక్లరేషన్)ను వ్రాయించుకుని పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో, 4వ పుస్తకంలో పొందుపరిచిన డాక్యుమెంట్ **నెం.175/2024గా** రిజిష్టరు చేయించియున్నారు. కనుక పై తెల్పిన జనరల్ పవరాఫ్ అటార్ని ద్వారా **ముప్పవరపు వెంకట్** గారి తాలూకా ఆస్తులకు సంబంధించి వారి తండ్రిగారైన **ముప్పవరపు మన్మధరావు,** చేయు లావాదేవీలు, స్థిరచరాస్థులకు సంబంధించిన వ్యవహారములు చెల్లనేరవు. అవన్నియు నా క్లయింట్‌ను బైండు చేయజాలవు అని పత్రికా ముఖముగా తెలియచేయుచున్నాము.

వేములపల్లి పద్మజ, న్యాయవాది,
పి.నెం.159, న్యూ ఆర్టీసీ కాలనీ, పటమట,
విజయవాడ. సెల్ : 9246178353.

150 అడుగుల జాతీయ పతాకంతో ర్యాలీ

విశాలాంధ్ర- నందిగామ: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమం లో భాగంగా స్థానిక గాంధీ సెంటర్లో ఈరోజు భారతీయ జనతా పార్టీ నందిగామ నియోజకవర్గ కన్వీనర్ శ్రీ తొర్లికొండ సీతారామయ్య ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించి 150 అడుగుల జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించిన నందిగామ ఆర్డీవో రవీంద్ర మాట్లాడుతూ ఈ దేశం సుస్థిరమైన ప్రభుత్వం చేతిలో ఉందని అన్నారు. ఈ సందర్భంగా స్థానిక గాంధీ సెంటర్లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తేజ కాలేజ్ దీక్షా కాలేజ్, కాకతీయ హైస్కూల్ రామకృష్ణ హైస్కూల్ నారాయణ ఆంగ్ల వేదిక్ హైస్కూల్ జడ్పీహెచ్ హైస్కూల్ మరికొన్ని పాఠశాలలు కాలేజీల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనిక ఉద్యోగుల అధ్య క్షులు వాసిరెడ్డి ప్రసాద్, తేజ డి వి ఆర్ కాలేజ్ ఆళ్ల రాంబాబు, బిజెపి ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి కేదార్నాథ్, పట్టణ అధ్యక్షుడు పులిపాటి లక్ష్మణరావు, విశ్వకర్మ యోజన కన్వీనర్ మునగంటి కామేశ్వరరావు, యువర్ మోర్చా గోటి క వెంకట అప్పారెడ్డి, ప్రధాన కార్యదర్శి తులసి కృష్ణ, కొత్త సాంబశివరావు, మురుమూరుశివ, కాలవ వెంకటేశ్వరరావు,గుంజి అనీల్, ఎర్ర గొర్ల లక్ష్మణ్, కోమరగిరి వాచస్పతి, బాదర్ల ఆంజనేయులు,చిట్టెం వెంకట నారాయణ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల నిరసన ప్రదర్శన

విశాలాంధ్ర- నందిగామ: ఫ్యాప్టో రాష్ట్ర సంఘం పిలుపుమేరకు అసంబద్ధమైన వర్క్ అడ్జస్ట్మెంట్లో ఉపాధ్యాయులకు జరుగుతున్న అన్యాయంపై రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమం ఫ్యాప్టో తరఫున నిర్వహించారు. అందులో భాగంగా నందిగామ ఎంఈఓకి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం నాగేశ్వరావు, ఎంవి ఎస్ ఎన్ బెనర్జీ, బి రమణయ్య, సిహెచ్ నరసింహారావు, ఎలమందయ్య, నాగులమీరా, శ్రీధర్, పాల్గొన్నారు.

జుజ్జూరులో 'యాంటీ లార్వా ఆపరేషన్'

విశాలాంధ్ర- వీరులపాడు: జ్వరంతో జుజ్జూరు గ్రామానికి చెందిన షేక్ ఆషా విజయవాడ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించగా ఉన్నత అధికారుల ఆదేశాలతో మరణించిన మహిళ ఏరియాలో "యాంటీ లార్వా ఆపరేషన్" ని నిర్వహించినట్లు సబ్ యూనిట్ ఆఫీసర్ (ఎస్ యు ఓ) మిరియాల శ్రీనివాసరావు మంగళవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారులు డా.గౌతమ్, రవి కిరణ్ రెడ్డి , హెల్త్ సూపర్వైజర్ వెంకటేశ్వర రెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఎంపీడీవోకు సత్కారం



విశాలాంధ్ర- నందిగామ: నందిగామ మండల పరిషత్ కార్యా లయంలో ఎంపీడీవోగా పనిచేస్తున్న విశ్వనాథ్ బదిలీ అయ్యారు. ఎంపీడీవో విశ్వనాథకు ఎంపీపీ ఆకుల హనుమంత రావు, ఆధ్వర్యంలో మండల పరిషత్ అధికారులు సిబ్బంది సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రాఘవ శర్మ, ఈవోపీఆర్డి పద్మజ్యోతి, సీనియర్ అసిస్టెంట్ నాగలక్ష్మి, జూని యర్ అసిస్టెంట్ మనీషా, క్లాక్ ఈశ్వర్, సర్పంచులు చెరుకూరు హైమారావు, కే కృష్ణ, కార్యదర్శులు, మండల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నతులుగా ఎదగాలి

విశాలాంధ్ర-కూచిపూడి : ప్రతి విద్యార్థి చదువుతోపాటు నాయకత్వ లక్షణాలను అలవర్చుకొని క్రమశిక్షణతో మెలుగుతూ భవిష్యత్తులో ఉన్నతులుగా ఎదగాలని మొవ్వ క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు కే ఏ వి ఎస్ వి ప్రసాద శాస్త్రి పిలుపునిచ్చారు. కళాశాలలో మంగళవారం విద్యార్థులతోపాటు నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ సమాజంలో వివిధ రంగాలలో పెరుగుతున్న సాంకేతిక నైపుణ్యాలను, విలువలను ఉపయోగించుకొని ఇష్టంతో విద్యనభ్యసించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు వేమూరి పరిశుద్ధ రాజు, గ్రంథాలయ పాలకులు సర్వారెడ్డి,అధ్యాపకులు టి శ్రీనివాస్, సుధాకర్, రంగనాయకులు, వాసు బాబు, ఆనంద్, విజయభేరి తదితరులు పాల్గొన్నారు. విట్ అమరావతి విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ సీటు సాధించిన శ్రీవిద్య, ఆమె తల్లిదండ్రులను సత్కరించారు.

పోలీసుల సేవలు స్ఫూర్తి దాయకం

విశాలాంధ్ర-చల్లపల్లి : సమాజ సేవలో పోలీసుల సేవలు స్ఫూర్తిదాయకం అని ఇండియా విలేజ్ మినిస్ట్రీస్ డైరెక్టర్ డాక్టర్ వేములపల్లి సురేష్ అన్నారు. చల్లపల్లిలో ఎస్ఐ సీహెచ్.చినబాబు బదిలీ సందర్భంగా అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ మాట్లాడుతూ ఎస్ఐ చినబాబు ఉత్తమ విధులు నిర్వర్తించటంతో పాటు పేదలకు తనవంతు సహాయం అందించారని తెలిపారు. ఎస్ఐ చినబాబును విశ్రాంత డీఎస్పీ కే.హరిరాజేంద్రబాబు, అవనిగడ్డ, చల్లపల్లి సీఐలు త్రినాథ్, నాగప్రసాద్, ఎస్ఐలు రమేష్, ప్రతాప్ రెడ్డి, సత్యనారాయణ, శ్రీనివాసరావు, సిపిఐ నాయకులు హనుమానుల సురేంద్రనాథ్వై బెనర్జీ వైస్ ఎంపీపీ మోర్ల రాంబాబు, ఉప సర్పంచ్ ముమ్మనేని రాజకుమార్, టీడీపీ నాయకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, జీ.ప్రదీప్, టీ.ఎన్.టీ.యూ.సీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రావి చంద్రశేఖర్ (చిట్టి), తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు మోర్ల శివ, ఈ కార్యక్రంలో అవనిగడ్డ సబ్ డివిజన్ లోని పోలీసులు పాల్గొన్నారు.

19న గన్నవరంలో టీడీపీ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరంలో నియోజకవర్గస్థాయి టీడీపీ కార్యాలయంను ఈనెల 19వ తేదీ ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరంలో టిడిపి కార్యాలయం కోసం స్థానిక గ్యాస్ కంపెనీ వద్ద ఓ ప్రైవేట్ భవనాన్ని అద్దెకు తీసుకున్నారు. ఈ మేరకు కార్యాలయ భవనానికి రంగులు వేయటం పూర్తికాగా, కార్యాలయంలో ఫర్నిచర్ ఇతరత్రా ఏర్పాట్లు వేగవంతంగా చేస్తున్నారు. కార్యాలయంలో జరుగుతున్న పనులను గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యాలయం లో పలు మార్పులు, చేర్పులు చెపుతూ సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ ప్రస్తుతం గన్నవరంలో ఉన్న కార్యాలయం సరిపోవటం లేదని దీంతో పెద్ద భవనాన్ని అద్దెకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ భవనంలో ఏర్పాట్లు పూర్తికావచ్చాయని ఈనెల 19వ తేదీ నుంచి కార్యాలయం అందుబాటులోకి వస్తుందని ఆయన వివరించారు.

వరిలో పాయలబాట... రైతులకు రాచబాట

విశాలాంధ్ర-పమిడిముక్కల: వరిసాగులో నాటు వేసే సమయం లోనే బాటలు తీయుట వలన బహుళ ప్రయోజనాలు పొందవచ్చని రైతులు అంటున్నారు. గతం లో బాటలు తీయకుండా కోత సమయం లో పాయలుగా తీసి అపరాలు చల్లే వారిని, ప్రస్తుతం నాట్లు వేసే సమయంలోనే బాటలు తీస్తున్నారని దీనివలన చేనుకి ఎరువు చేయాలన్నా, మందులు పిచికారీ చేయాలన్నా బాటలు వలన అనువుగా ఉంటుందని ఐనంపూడి కి చెందిన రైతులు అంటున్నారు. వరి కోతకు వచ్చే సమయానికి అగ్గి తెగులు,దోమతెగులు వాటిపై నివారణ చర్యలు చేపట్టటానికి పాయలు(బాటలు) అనువుగా ఉంటాయని రైతులు అంటున్నారు.

విద్యార్థులకు పోటీలు

విశాలాంధ్ర-పమిడిముక్కల: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు మేరకు స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాల లోని విద్యార్థులకు విద్యా విషయాలు, క్రీడల్లో ను పోటీలు నిర్వహించామని పెనుమత్స యు.పి.పాఠశాల హెచ్ఎం యం. శ్రీధర్ తెలిపారు. మంగళవారం పెనుమత్స పాఠశాల లోని విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, చిత్రలేఖనం మరియు పలు ఆటల పోటీలు నిర్వహించామని తెలిపారు.విజేతలైన వారికి బహుమతులు ఆగష్టు 15వ తేదిన అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

17 నుంచి రెవెన్యూ సదస్సులు

విశాలాంధ్ర-కూచిపూడి : గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన అన్ని సమస్యలనుపరిష్కరించాలనే ప్రాథమిక లక్ష్యంతో ప్రభుత్వం పర్యవేక్షణలో నిర్వహిస్తున్న గ్రామ రెవెన్యూ సదస్సులు విజయవంతం చేయడానికి గ్రామస్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని తాసిల్దార్ కే మస్తాన్ సూచించారు. మొవ్వ తాసిల్దార్ కార్యాలయంలో మంగళవారం దీనిపై వి.ఆర్.ఓ.లతో సమావేశం నిర్వహించారు. రెవెన్యూసదస్సులపై గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించే రీతిలో ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ఈనెల 17 నుంచి సెప్టెంబరు 21వ తేదీ వరకు షెడ్యూల్ ప్రకారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు సమావేశాలు నిర్వహించాలన్నారు. ఈనెల17నతొలి రోజు గూడపాడు గ్రామంతో రెవెన్యూ సదస్సులు ప్రారంభిస్తామనిఆయన వివరించారు.

దోమల నివారణకు ఫాగింగ్

విశాలాంధ్ర-ఏ కొండూరు : మాధవరం గ్రామ పంచాయతీలో ఎంపి డిఓ కృష్ణా పరమత్ము ఆదేశాలు మేరకు మంగళవారం సర్పంచ్ కుక్కల సీతమ్మ వైకుంఠరావు ఆధ్వర్యంలో గ్రామంలో దోమల నివారణకు ఫా గింగ్ పనలు చేపట్టడం జరిగిందని అన్నారు. సర్పంచ్ మాట్లాడుతు గ్రామంలో అక్కడ అక్కడ జ్వరాలు ఉండటంతో గ్రామ పుర విధుల్లో కచ్చా డ్రైన్ పూడిక తీత తీయంచడం, మురుగు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటున్నా మని అన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తి గత శుభ్రతను పాటించాలని గృహాలలో నిల్వ నీరు ఉండ కుండా ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలి ఆమె గ్రామ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నాగేంద్రబాబు ఏఎన్ఎంలు సచివాలయ సిబ్బంది ఆశా వర్కర్లు పాల్గొన్నారు

తాగునీటి సమస్యని 24 గంటల్లో పరిష్కరించాలి

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : కండ్రిక శివారు ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యని 24 గంటల్లో పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర సంబందిత అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కమిషనర్ నగర పర్యటనలో భాగంగా 64వ డివిజన్ పాతపాడు, కండ్రిక, ప్రకాష్‌నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా ప్రాంతాల్లో రోడ్డు సైడ్ మార్జిన్‌లో పెరిగిన మొక్కలను తక్షణం పారిశుధ్య కార్మికులు తొలిగించాలన్నారు. కండ్రికలో త్రాగునీటి సమస్య లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు జరుగుతున్న పనులను పరిశీలించారు. మంచినీటి సరఫరా, తాత్కాలిక మరుగుదొడ్ల ఏర్పాట్లు పరిశీలించి ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలలో వీఎంసీ ఈఈ శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఇంటింటికి కుళాయి సర్వే పరిశీలన కమిషనర్ ధ్యానచంద్ర

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ సోమవారం నుండి ప్రారంభించిన ఇంటింటి సర్వేలో భాగంగా నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర మంగళవారం గాంధీనగర్‌లో ఇంటింటికీ కుళాయికి జరుగుతున్న సర్వే తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడ్మిన్ సెక్రటరీలు, ఎమినిటీ సెక్రటరీలు చేస్తున్న సర్వే అంశాలపై సమగ్ర నివేదికను రూపొందించాలని సూచించారు. ఈవారం చివరికల్లా నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 2,17,083 అసెస్మెంట్‌లకు సర్వేని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వీ.శ్రీనివాస్, అడ్మిన్ సెక్రటరీ, ఎమినిటీస్ సెక్రటరీ పాల్గొన్నారు.

15న కబేళా, చేపల మార్కెట్లు, మాంసపు దుకాణాలకు సెలవు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ఈ నెల 15వ తేదీన 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కబేళాకు సెలవు ప్రకటించినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం.ధ్యానచంద్ర మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. బుధవారం రాత్రి నుండి కబేళాలో ఎలాంటి జంతువులను వధించేందుకు అనుమతి లేదని, నగరంలో ఉన్న అన్ని చికెన్, మటన్ షాపులు, చేపల మార్కెట్లు అన్నీ కూడా తెరిచేందుకు అనుమతి లేదని తెలిపారు. ఎవరైనా అనుమతి లేకుండా జీవాలను వధించిన యెడల, లేదా షాపులను తెరిచినా, మటన్, చికెన్, చేపలను అమ్మిన యెడల చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. మటన్, చికెన్, చేపలు హోల్‌సేల్, రిటైల్ వ్యాపారస్తులు అన్ని షాపులు మూసి వేయాలని ఆదేశించారు.

టిడ్కో గృహాల్లో విజిలెన్స్ తనిఖీలు

విశాలాంధ్ర-మంగళగిరి : పట్టణంలోని టిడ్కో గృహాల్లో విజిలెన్స్ అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. 1728 గృహాలను నిర్మించారు. ఇటీవల కొంతమంది గృహాలు లీకై కారుతున్నట్లుగా అధికారులకు ఫిర్యాదు చేశారు. భవన నిర్మాణ నాణ్యత, రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలను యంత్రం ద్వారా తనిఖీలు చేశారు. గృహాలు లబ్ధిదారులకు కేటాయించే దానిలో అవినీతి కూడా జరిగిందని, దానిపై కూడా ఫిర్యాదులు రావడంతో తనిఖీలు చేసినట్లుగా తెలిపారు. రోడ్లను తవ్వి నాణ్యతను పరిశీలించారు. పరీక్షకు పంపుతున్నట్లుగా తెలిపారు.

చెల్లని చెక్కు కేసులో వైద్యురాలికి జైలు

విశాలాంధ్ర-మంగళగిరి : చెల్లని చెక్కు కేసులో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలికి 6 నెలలు జైలు శిక్ష, రూ.6 లక్షలు కాంపెన్సేషన్ చెల్లించాలని మంగళగిరి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.సురేష్ బాబు మంగళవారం తీర్పు చెప్పారు. మంగళగిరి పట్టణానికి చెందిన ఫిర్యాది కోధమల కుమార్ కథనం ప్రకారం ఎన్టీఆర్ జిల్లా పరిటాల ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ జంగా పద్మజ తన వద్ద రూ.10 లక్షలు తన కుటుంబ ఖర్చుల నిమిత్తం తీసుకొని అనంతరం 2019లో రూ.6 లక్షలకు పార్ట్ పేమెంట్ కింద చెక్కు ఇవ్వగా మంగళగిరి కెనరా బ్యాంకులో వేయడం జరిగిందని, డబ్బులు లేవని చెప్పగా, చెక్కు బౌన్సు కేసు వేయటం జరిగిందని అన్నారు.

ప్రతి ఇంటిపై 'జాతీయ జెండా' ఎగురవేయాలి: ఉమా శంకర్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : తూర్పు నియోజకవర్గం 6వ మండలం అధ్యక్షుడు సురేష్ కుమార్ జైన్ ఆధ్వర్యంలో స్థానిక కొత్తపేటలోని చిన్న ఆంజనేయస్వామి గుడి వద్ద నుంచి బోస్ బొమ్మ సెంటర్ 'హర్ ఘర్ తిరంగ' ర్యాలీ మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ తూర్పు కన్వీనర్ డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్ జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఎందరో త్యాగమూర్తుల ఫలితంగా మన దేశానికి స్వాతంత్య్రం వచ్చిందన్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల అగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దేవిశెట్టి బాబురావు, తల్లం మనోజ్ కుమార్, వేమూరి అనిల్ కుమార్, మెడికల్ రిప్రజెంటేటివ్, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పంట దిగుబడి అంచనా ప్రయోగా ట్రైనింగ్

విశాలాంధ్ర-తెనాలి : వ్యవసాయశాఖ సిబ్బందికి పంట దిగుబడి అంచనా ప్రయోగ ట్రైనింగ్ కార్యక్రమం సబ్‌కలెక్టర్ ఆఫీస్ పాదుపు భవన్‌లో మంగళవారం జరిగింది. కార్యక్రమంలో తెనాలి సబ్‌డివిజన్‌లో గల తెనాలి, దుగ్గిరాల, కొల్లిపర మండల వ్యవసాయాధికారులు, తెనాలి, కొల్లిపర మండలాల అసిస్టెంట్ స్టటిస్టికల్ ఆఫీసర్స్ ఈ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్.ఉషారాణి మాట్లాడుతూ పంట కోత ప్రయోగాలు వరి పంటలపై ప్రతి రెవిన్యూ గ్రామానికి 4 ప్రయోగాలు నిర్వహిస్తామని, ఈ పంట ప్రయోగాలలో వచ్చిన దిగుబడుల ఆధారంగా ఆ గ్రామ సరాసరి నిర్ణయిస్తామని చెప్పారు. ఫీల్డ్ లెవల్‌లో పనిచేయు వీఏఏ, యంపిఈఓ, వీహెచ్ఏకు తెనాలి ఏయస్ఓ వాసుబాబు శిక్షణనిచ్చారు. ఏయస్ఓ టి.మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ దిగుబడిని సరాసరి చేసి ఎకరాకు/హెక్టారుకి లెక్కించి ఆ గ్రామ సరాసరి దిగుబడిగా భావించి ఫాం-2లో నింపి సిపిఒ ఆఫీస్‌కు పంపుతామని చెప్పారు.

నేడు నగర కమిషనర్‌గా పులి శ్రీనివాసులు బాధ్యతలు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్‌గా పులి శ్రీనివాసులు ఈ నెల 14న ఉదయం 9.30 గంటలకు విధుల్లో చేరనున్నారు. చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న పులి శ్రీనివాసులు 2017వ బ్యాచ్ ఐఏఎస్ అధికారి. గతంలో ఐఏఎస్ క్యాడర్‌లో సర్వే, సెటిల్‌మెంట్స్, ల్యాండ్ రికార్డ్స్ అడిషనల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహించారు. అలాగే డిప్యూటీ కలెక్టర్, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ హోదాలో గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్, అదనపు కమిషనర్, కేఆర్ పురం ఐటీడీఏ పీఓ, పశ్చిమ గోదావరి డీఆర్‌డీఏ పీడీ, జంగారెడ్డిగూడెం ఆర్డీఓ(ఎఫ్ఏసీ), కేఆర్ పురం ట్రైబల్ వెల్ఫేర్ ఎస్డీసీ(ఎఫ్ఏసీ), పోలవరం గిరిజన సంక్షేమం ఎస్డీసీ, పశ్చిమ గోదావరి జెడ్పీ సీఈఓ(ఎఫ్ఏసీ), హైదరాబాదులోని ఏపీఐఐసీ ఎస్డీసీ (భూములు), గుంటూరు జిల్లా డ్వామా పీడీ, అమరావతి-అనంతపురం ఎక్స్‌ప్రెస్ హైవే ఎస్డీసీ, గుంటూరు జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ(ఎఫ్ఏసీ), గుంటూరు జిల్లా డీఆర్వో, పశ్చిమ గోదావరి జిల్లా జెడ్పీ సీఈఓ, పీడీ, డీఆర్‌డీఏ(ఎఫ్ఏసీ), పీడీ డ్వామా(ఎఫ్ఏసీ), డీపీఓ(ఎఫ్ఏసీ) ప్రకాశం డీఆర్వోగా జిల్లా స్థాయిలో పలు బాధ్యతల్లో విధులు నిర్వహించారు. అలాగే అద్దంకి, పెదకూరపాడు, ఎస్ఎన్ పాడు తహశీల్దార్‌గా, ఏపీ సెక్రెటేరియట్‌లో వివిధ కేడర్లలో విధులు నిర్వహించారు. ప్రత్యేకంగా ఏఈఆర్ఓ, ఏఆర్ఓ, ఈఆర్ఓ, ఆర్ఓ, పలు మున్సిపాలిటీలకు, మండల పరిషత్‌లకు ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహించారు. నియోజకవర్గ అభివృద్ధి అధికారి, గుంటూరు నగరపాలక సంస్థలో ప్రభుత్వం నిర్వహించిన నోడల్ అధికారి, ప్రత్యేక అధికారిగా పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ చేశారు. సర్వీస్‌లో వివిధ ఉన్నతాధికారుల నుంచి 7 అవార్డ్‌లు, ఉత్తమ అధికారిగా 9 సార్లు అవార్డ్‌లు ఈయన అందుకోవడం జరిగింది.

జనం సమస్యలు పార్లమెంట్‌లో ప్రస్తావనకు రాకపోవటం బాధాకరం

విశాలాంధ్ర-గుంటూరువైద్యం : జనం సమస్యలు పార్లమెంట్‌లో ప్రస్తావనకు రాకపోతే ప్రయోజనం ఏమిటి అన్న ప్రశ్న దేశ ప్రజల్లో తలెత్తుతుందని, జనం ఘోషే వినిపించటం మాయమై పోయిన పరిస్థితి ఆందోళనకరమని రాజకీయ విశ్లేషకులు ఇ.చంద్రయ్య ఆవేదన వ్యక్తంచేశారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'పార్లమెంట్‌లో ప్రస్తావనకు రాని ప్రజా సమస్యలు' అనే అంశంపై వక్తలు చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ పార్లమెంట్‌లో రైతుల సమస్యలపై చర్చ సక్రమంగా జరగటం లేదని, ఒక్కోసారి ధరల పెరుగుదల ప్రసక్తి వచ్చింది గానీ తగు చర్చ జరగలేదని దుయ్యబట్టారు. నిరుద్యోగ సమస్య యువకుల నైరాశ్యం గురించి ఇసుమంత ప్రసక్తి కూడా లేదన్నారు. వరుసగా జరుగుతున్న రైలు, రోడ్డు ప్రమాదాల గురించి సభలో ప్రస్తావనే రాకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రజా చైతన్యవాది కన్వీనర్ వీవీ రావ్ మాట్లాడుతూ అణగారిన వర్గాల వారి సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవటంతో ఆ వర్గాల వారిని పార్లమెంట్ ఆవరణలోకి ప్రవేశింపజేసి వారు తమ గోడు వెళ్లబోసుకునే అవకాశాన్ని ప్రతిపక్షాల వారు కల్పించటంతో ప్రభుత్వ పక్షం కంపించిపోయిందన్నారు. సభపతులు భయకంపితులైపోయి ప్రభుత్వ సమర్ధనే తమ కర్తవ్యం అన్న రీతిలో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఈ చర్చా కార్యక్రమంలో కొండా శివరామిరెడ్డి, చంద్రశేఖర్, గుప్తా తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన రోటరీ క్లబ్ సభ్యులు

విశాలాంధ్ర-మంగళగిరి : సీకే గర్ల్స్ హైస్కూల్ ఆవరణలో రోటరీ క్లబ్ ఆఫ్ మంగళగిరి ఆధ్వర్యంలో మంగళవారం మొక్కలు నాటారు. ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి ఎన్.బాబురావు హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాతావరణ కాలుష్యం అరికట్టడానికి, సకాలంలో వర్షాలు పడటానికి తప్పనిసరిగా మొక్కలు నాటాలన్నారు. రోటరీ డిస్ట్రిక్ట్ 3150 పబ్లిక్ ఇమేజ్ కో-చైర్మన్ ఇసునూరి అనిల్ చక్రవర్తి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతో పాటు విద్యార్థుల్లో మొక్కలు పెంపకంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో కాలేజీ ఆవరణలో మొక్కలు నాటడం జరుగుతుందని అన్నారు. రోటరీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస రావు, హైస్కూల్ కమిటీ అధ్యక్షులు సీహెచ్ కళ్యాణ్ కుమార్, ఇన్‌చార్జ్ హెచ్ఎం వి.తనూజ, రోటరీ డైరెక్టర్లు కాపరౌతు సుందరయ్య, కొతరపు వేణుగోపాల్, కేవీఎస్ ప్రకాశరావు, ఉడతా శ్రీనివాసరావు, కె.రాము, పూర్వ అధ్యక్షులు అందే రేవంత్, టి.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనం మాయం

విశాలాంధ్ర-మంగళగిరి : ఇంటి ముందు పార్కు చేసి ఉన్న ద్విచక్ర వాహనం మాయమైన ఘటన మంగళగిరి పట్టణంలో జరిగింది. స్థానిక అన్నపూర్ణ డీలక్స్ ఎదురుగల మీ సేవ కేంద్రం దగ్గర ద్విచక్ర వాహనాన్ని పార్క్ చేయగా కనిపించలేదు. గత ఏడాది మీసేవ కేంద్రంలో కొంత సొత్తు కూడా చోరీకి గురైన ఘటన విధితమే. మీసేవ కేంద్రం నిర్వాహకుడు నటరాజ్ బంధువులు సోమవారం రాత్రి ద్విచక్ర వాహనాన్ని అక్కడ పార్కు చేసి మంగళవారం ఉదయం వచ్చి చూసే సరికి ద్విచక్ర వాహనం గుర్తుతెలియని వ్యక్తులు మాయం చేసినట్లు తెలిసింది. పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు బాధితుడు తెలిపారు.

సర్పంచిగా చాట్ల శాంత బాధ్యతలు

విశాలాంధ్ర-దుర్గి: దుర్గి సర్పంచిగా చాట్ల శాంత మంగళవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. జిల్లా గ్రామ పంచాయతీ అధికారి ఎంవీ భాస్కర్ రెడ్డి చాట్ల శాంత సర్పంచి బాధ్యతలు చేపట్టుటకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు

బాల్య వివాహాలు అరికట్టాలి

విశాలాంధ్ర-దాచేపల్లి: బాల్య వివాహాలను అరికట్టడానికి తల్లిదండ్రులు సహకరించాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు దాచేపల్లి పర్యవేక్షకురాలు శ్రీలక్ష్మి కోరారు. మంగళవారం స్థానిక ఆదర్శ పాఠశాలలో విద్యార్థినిలకు అవగాహన సదస్సు నిర్వహించారు. దీనికి ప్రిన్సిపాల్ రవికుమార్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీలక్ష్మి ప్రసంగించారు. అంగన్వాడీ కార్యకర్తలు పద్మ, నాగేంద్రం, సుమతీ, మల్లీశ్వరి, కమల్బీతో పాటు ఉపాధ్యాయినిలు కలిసి పాఠశాల ప్రాంగణంలో వివిధ రకాల మొక్కలు నాటారు.

కొనసాగుతున్న సర్పంచ్ కార్యదర్శుల శిక్షణ

విశాలాంధ్ర-పెదనందిపాడు : స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి సంస్థ, గ్రామ స్వరాజ్ అభియాన్ ఆధ్వర్యంలో జరుగుతున్న గ్రామ పంచాయతీ 2024-25 అభివృద్ధి ప్రణాళిక కొరకు జరుగుతున్న సర్పంచులు, కార్యదర్శుల శిక్షణ మంగళవారం రెండవరోజు కొనసాగింది. ఎంపీపీ తమలపాకుల హెప్సీబా అధ్యక్షతన జరిగిన శిక్షణ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు తమ ప్రాధాన్యత ప్రణాళికను ప్రజా ప్రతినిధులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీఓ సాయిలీల, ఉప ఎంపీపీలు షేక్.ఖాశింబి, సాంబశివరావు, కార్యాలయ పర్యవేక్షకుడు స్వామిరెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటి, ఎస్‌విఎన్ కాలనీ ఎక్స్‌టెన్షన్, తారకరామ నగర్ 1వ లైను, మువ్వా రెసిడెన్సీ, ఫ్లాట్ నెం.303రు కాపురస్తులు **ముసులూరి సాంబశివరావు గారి కుమారుడు ముసులూరి మధుబాబు (సెల్: 9154234111)** అను నేను నా పేరిట గల **పాస్‌పోర్ట్ నెం. H2028627** ఒరిజినల్‌ను తీసుకుని **ది.01-08-2024**న నా ఇంటి నుండి ఆర్‌టిఓ ఆఫీసు వద్దకు టూవీలర్‌పై వెళ్ళుచుండగా పోయినది. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

విజయవంతంగా వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-రొంపిచర్ల : స్థానిక బీసీ కాలనీలో గల భగత్ సింగ్ భవన్‌లో మంగళవారం భగత్ సింగ్ భవన్ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి వ్యాసరచన పోటీలు విజయవంతంగా జరిగాయి. భగత్ సింగ్ భవన్ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో మండలంలో అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు దుర్వ్యసనాలు-దేశ ప్రగతిపై వాటి ప్రభావాలు అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాస రచన పోటీలలో మండలంలో వివిధ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుంచి 300 మందికి పైగా విద్యార్థులు హాజరైనారని భగత్ సింగ్ భవన్ నిర్వహణ కమిటీ ముఖ్య కార్యదర్శి ఎస్.రామకృష్ణంరాజు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు ఈ నెల 15న జరిగే 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ భవన్ నిర్వహణ కమిటీ సభ్యులు ఎస్.శేషంరాజు, వి.వెంకట సుబ్బరాజు, కె.శివరావు, బి.శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నాక్షియంటు అయిన గుంటూరు జిల్లా, దాచేపల్లి(మం), దాచేపల్లి గ్రామం, అచ్చంపాలెంవీధి, డోర్.నెం.5-318రు, ప్రస్తుతం గుంటూరు సిటీ కాపురస్తులు అక్కినపల్లి చిన్న కోటయ్య గారి కుమారుడు అక్కినపల్లి బాలయ్య గారి సూచనల మేరకు యావన్మందికీ తెలియజేయునదేమనగా, నాక్షియంటుకు చెందిన ఆస్తి యొక్క ఒరిజినల్ లింకు దస్తావేజులు అనగా విక్రయ దస్తా వేజు నెం:2798/2012రు మరికొన్ని డాక్యుమెంట్లు కవరులో పెట్టుకొని ది:09-08-2024 అరండల్‌పేటలో జిరాక్స్ తీయించుకొని వెళ్ళినప్పుడు సదరు పై తెలిపిన దస్తావేజులు పోయినవి. ఆ చుట్టుపక్కల ఎంత వెతికినను, విచారించినను దొరకలేదు. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికినయెడల నాకు గాని, నాక్షియంటుకు గాని అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును. అట్లు కాక సదరు దస్తావేజును ఉపయోగించి వివిధమైన అన్యాక్రాంతములు జరిపిన నా క్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని తెలియజేయటమైనది.

కొండవీటి శ్రీనివాస రావు, అడ్వకేట్
GF-101 వంశీ రెసిడెన్సీ 4th లైన్,
NGO's కాలనీ, గుంటూరు, సెల్: 94404 45087

బహిరంగ ప్రకటన

నాక్లయింటు అయిన గుంటూరు జిల్లా, తాడికొండ (మం), రావెల గ్రామం, డోర్.నెం. 3-26 కాపురస్తురాలు భీమవరపు రంగనాయకి గారి కుమార్తెయున్నూ, పోలూరి వెంకటరత్నారెడ్డి గారి భార్యయున్నూ అయిన భీమవరపు అలేఖ్య గారి సూచనలమేరకు యావన్మందికీ తెలియజేయునది ఏమనగా, నాక్లయింటు పేరుతో ది:29-03-2022న దఖలు దస్తావేజు నెం.2459/2022రుగా యస్.ఆర్.ఓ. నల్లపాడు ద్వారా రిజిష్టరు పొందిన ఆస్తి అనగా గుంటూరు డి॥, నల్లపాడు సబ్.డి॥, రావెల గ్రామ డి.నెం.388 య.5-54సెంట్లు మింజుమలె య.1-50సెంట్లు భూమికి చెందిన దస్తావేజు యొక్క ఒరిజినల్ లింకు దఖలు దస్తావేజు నెం. 4933/1994 యస్.ఆర్.ఓ.గుంటూరు మరికొన్ని డాక్యు మెంట్లు ను నాక్లయింటు ది.09-08-2024న తాడికొండ రిజిష్ట్రారు వారి ఆఫీసు దగ్గర జిరాక్స్ తీయించుకొని మరల ఇంటికివెళ్ళు క్రమంలో సదరు ఒరిజినల్ లింకు దఖలు దస్తావేజు నెం.4933/1994 కనిపించలేదు ఆచుట్టుప్రక్కల ఎంత వెతికినను దొరకలేదు. కావున సదరు ఒరిజినల్ లింకు దఖలు దస్తావేజు నెం. 4933/1994గల కవరు ఎవరికైనా దొరికినయెడల నా క్లయింటుకు గాని, ఈ క్రింది అడ్రస్ నందు గాని అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును. అట్లుకాక సదరు దస్తావేజును ఉపయోగించి వివిధమైన అన్యాక్రాంతములు జరిపిన నా క్లయింటు తీసుకొను చట్టపరమైన సివిల్ & క్రిమినల్ చర్యలకు బాధ్యులుకాగలరని తెలియజేయటమైనది.

వి. బాలాజీ విశ్వనాథ రెడ్డి, అడ్వకేటు,
గుంటూరు. సెల్: 9032250124

ప్రతీ ఇంటిపై త్రివర్ణపతాకం రెపరెపలాడాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన అమరవీరుల పోరాట స్ఫూర్తితో ప్రతీ హృదయం నిండాలని జిల్లా జనసేన పార్టీ అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. ఆగష్టు15 స్వాతంత్ర్య దినోత్సవం నాడు ప్రతీ ఇంటిపై త్రివర్ణపతాకం రెపరెపలాడాలని ఆయన అభిలాషించారు. ఆజాదీకా అమృత్ మహోత్సవం హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఎదుట ఉన్న తపాలా కార్యాలయం ఎదుట మంగళవారం ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిపేందుకు సర్పంచ్ లకు గతంలో ఎన్నడూ లేనివిధంగా భారీగా నిధులు విడుదల చేయటం హర్షణీయమన్నారు. కార్యక్రమంలో సోమి ఉదయ్ కుమార్, రాధాకృష్ణ, గుర్రాల ఉమ, నాజర్ వలి ,గోపిశెట్టి రాజశేఖర్, తాడికొండ శ్రీనివాస్, నరసింహ మూర్తి, లక్ష్మీనారాయణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్ కౌన్సిల్ చట్టాన్ని విస్తృతపరచాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విలేకరుల సంక్షేమానికి కూడా ప్రాధాన్యం ఇచ్చేలా ప్రెస్ కౌన్సిల్ చట్టం 1978ను విస్తృతపరచాలని ప్రభుత్వాన్ని కమ్యూనిస్ట్ ఇండియా జాతీయ కార్యదర్శి తోట సంగమేశ్వర రావు(సంగమ్) ఒక ప్రకటనలో కోరారు. మీడియా సంస్థలు మీడియా ఏజెన్సీల పర్యవేక్షణకు మాత్రమే కాకుండా మీడియా రంగానికి కీలకమైన వార్తా సేకరణ చేపట్టే విలేకరుల సంక్షేమం అత్యంత ముఖ్యమైన అంశమని, మీడియా రంగానికి ఉన్న రెండు కళ్ళలో విలేకరులు ఒక కన్ను అని అన్నారు. వారి సంక్షేమానికి చర్యలు చేపట్టడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.

వక్ఫ్ బోర్డు ఆస్తుల బిల్లులపై కేంద్రం పునరాలోచించాలి

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఇటీవల ప్రవేశపెట్టిన వక్ఫ్‌బోర్డు ఆస్తుల బిల్లులపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచించాలని నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ అధినేత అజిత్ పవార్ కోరడం పట్ల ఆ పార్టీ రాష్ట్ర కన్వీనర్ జమీల్ అహ్మద్ బేగ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ముస్లిం మైనారిటీలకు అన్యాయం జరిగితే పోరాటానికి సిద్ధమని జనసమ్మాన్ యాత్ర సందర్భంగా అజిత్ పవార్ ఈ వ్యాఖ్యలు చేశారని బేగ్ తెలిపారు. అంతేకాకుండా వక్ఫ్ ఆస్తులు దుర్వినియోగం కాకుండా చూడాలని సూచించారని అన్నారు. ఎన్డీఏ భాగస్వామిగా ఉన్న రాష్ట్రంలోని తెలుగుదేశం ప్రభుత్వం కూడా కేంద్రంపై వత్తిడి తెచ్చి వక్ఫ్ ఆస్తులు దుర్వినియోగం కాకుండా చూడాలని, ముస్లిం మైనారిటీలకు అండగా నిలవాలని బేగ్ కోరారు.

ఫాతిమా బీఈడీ కళాశాల సందర్శించిన అధికారులు

విశాలాంధ్ర-దాచేపల్లి: నగర పంచాయతీ పరిధిలోని నడికూడి ఫాతిమా బీఈడీ కళాశాలను విద్యా శాఖ ఉన్నతాధికారులు సందర్శించారు. విద్యార్థులు, అధ్యాపకులతో మాట్లాడారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. వారిలో ఎడ్యుకేషన్ బీఓఎస్ చైర్ పర్సన్ జీవీ శివ లక్ష్మి, డీన్ రవికుమార్, కో ఆర్డినేటర్ సుబ్బారావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ శివప్రసాద్ ఉన్నారు. వీరందరినీ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఫాదర్ యేరువా బాలశౌరి రెడ్డి, ప్రిన్సిపాల్ యాగంటి భగవాన్ రావు ఘనంగా సన్మానించారు.

జీరో ఎనర్జీ కూల్ ఛాంబర్ నిర్మాణంపై అవగాహన

విశాలాంధ్ర-పెదకాకాని : విజయవాడ కేఎల్ యూనివర్సిటీ వ్యవసాయ కళాశాల విద్యార్థులు మంగళవారం మండల పరిధిలోని కొప్పురావు గ్రామంలో జీరో ఎనర్జీ కూల్ ఛాంబర్ నిర్మాణంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ ఆలా సాంబశివరావు మాట్లాడుతూ ఈ జీరో ఎనర్జీ కూల్ ఛాంబర్ వలన చిన్న సన్నకారు రైతులకు అనేక ఉపయోగాలున్నాయన్నారు. మార్కెట్లో కూరగాయలు, పండ్లు ధరలు తక్కువగా ఉన్నప్పుడు ఈ ఫెసిలిటీని వాడుకోవటం వలన 10, 15 రోజులు కాయగూరలు, పండ్లు పాడవకుండా ఉంటాయన్నారు. ప్రతిఒక్కరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీఏఏ వి.భవాని, విద్యార్థులు జగదీశ్ రెడ్డి, హేమంత్, ఉదయ్ కుమార్, మోహన్ సాయి, శేషు, హేమవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణాల్లో నూతన టెక్నాలజీ వాడాలి : పెమ్మసాని

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఒకప్పుడు ఏపీ, తెలంగాణాలో జరిగిన అభివృద్ధిని చూసి ఇతర రాష్ట్రాలు కాపీ కొట్టేవి. తిరిగి ఆ రోజులు రావాలని గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. హైదరాబాద్‌లో గల ఎన్ఐఆర్‌డిపిఆర్(నేషనల్ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్, పంచాయతీ రాజ్) ఇన్స్‌టిట్యూట్‌లో మంగళవారం జరిగిన 66వ జనరల్ కౌన్సిల్ సమావేశానికి కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, గ్రామీణాభివృద్ధి శాఖ మరో కేంద్ర సహాయ మంత్రి అయిన కమలేష్ పాశ్వాన్‌తో కలిసి కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. ముందుగా సంబంధిత కేంద్ర, రాష్ట్ర శాఖాధికారులతో కలిసి రోడ్ల నిర్మాణాలపై పెమ్మసాని పరిశీలన జరిపారు. రహదారుల నిర్మాణాలకు సంబంధించి అధికారులు కేంద్ర, రాష్ట్ర స్థాయిలో అవలంబిస్తున్న విధానాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. నల్లరేగడి, ఎర్ర రేగడి నేలలపై జరుపుతున్న నిర్మాణాలపై అధికారులు పలు వివరాలు అందజేశారు. అలాగే నూతన సాంకేతిక విధానాలైన ప్లాస్టిక్ వేస్ట్‌ను ఉపయోగించి, ఎఫ్.డి.ఆర్ టెక్నాలజీతో నిర్మిస్తున్న పద్ధతులను పెమ్మసానికి అధికారులు వివరించారు.

అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ అందుబాటులో ఉన్న టెక్నాలజీతో పాటు నూతన సాంకేతికతను కూడా ఉపయోగించి రహదారుల నిర్మాణాలను చేపట్టాలని, ఆలోచన విధానాల్లో ఇతర రాష్ట్రాలకు మనం ఒక ప్రత్యామ్నాయంగా ఉండాలని అధికారులకు సూచించారు. ఏపీ, తెలంగాణకు చెందిన రూరల్ డెవలప్ మెంట్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

10 శాతం స్థలాన్ని వదిలిపెట్టాలి

విశాలాంధ్ర-తాడికొండ : రాజధాని అమరావతి రావడంతో తాడికొండ మండలంలో విస్తారంగా వ్యాపారులు వెంచర్లు వేస్తున్నారని, అయితే వెంచర్లలో 10 శాతం స్థలాన్ని పంచాయితీకి అప్పగించడం లేదని అలాంటి వెంచర్ల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని మోతడక ఎంపీటీసీ సభ్యులు కంచర్ల సాంబశివరావు అధికారులను కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడారు. మోతడక గ్రామ చుట్టుపక్కల విస్తారంగా వెంచర్లు వెలిశాయి. ఎలాంటి అనుమతులు లేకుండా వెంచర్లు వేసి లక్షల్లో సంపాదిస్తున్నారు. కనీసం సీఆర్డీఏ అనుమతి ఉండటం లేదు. ఎల్పీ నెంబర్లు లేకుండా ఇష్టానుసారంగా వెంచర్లు వేసి సొమ్ము చేసుకుంటున్నారు. తహశీల్దార్లు వ్యవసాయ భూమిని కన్వర్షన్ చేయటంతో వెంచర్లలో ప్లాట్లు వేసి అమ్మకాలు జరుపుతున్నారు. తద్వారా పంచాయతీకి రావలసిన ఆదాయానికి భారీగా గండి పడుతుంది. అలాగే 18 సంవత్సరాలు నిండకుండానే లాం గ్రామంలో బాలికలకు వివాహాలు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, వారిని చైతన్యవంతం చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సీడీపీఓ ప్రసన్నాంబ తెలిపారు. ఎంపీపీ తాళ్ల భాగ్యలక్ష్మి, ఎంపీడీవో అత్తోట దీప్తి, తహశీల్దార్ కె.నాసరయ్య, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మోడల్ ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని లోకేష్‌కు వినతి

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని మోడల్ ఆసుపత్రిగా చేసి నూతన భవనాన్ని నిర్మించాలని కోరుతూ వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి సాధన కమిటీ ఆధ్వర్యంలో ఉండవల్లి మంత్రి నారా లోకేష్ నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. గత పది సంవత్సరాలుగా మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రి కనీస వసతులు లేక భవనం శిథిలావస్థలో ఉన్నదని విన్నవించారు. ప్రస్తుతం మంగళగిరి తాడేపల్లి జనాభా దృష్ట్యా, ప్రజల ఆరోగ్య అవసరాల కోసం ఇప్పుడున్న ఆసుపత్రిని కూల్చివేసి, నూతన భవనాన్ని నిర్మించి, వంద పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని మంత్రి లోకేష్‌ను కోరారు. దీంతో ఆయన స్పందించి ఆరోగ్య శాఖ మంత్రితో మాట్లాడి మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మోడల్ ఆసుపత్రిగా చేస్తానని హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ కన్వీనర్ డాక్టర్ మాజేటి వంశీకృష్ణ, చైర్మన్ డాక్టర్ కేవీఎస్ సాయి ప్రసాద్, కో కన్వీనర్ నన్నపనేని నాగేశ్వరరావు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ నాయకులు వి.వెంకటేశ్వర రావు, సిందే బాలకృష్ణ, దామర్ల నాగమణి, చిన్ని తిరుపతయ్య, కె.సుందరయ్య, ఎం.నాగేశ్వరరావు, రాజేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వయనాడ్ బాధితుల కోసం విరాళాల సేకరణ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కేరళ రాష్ట్రం వయనాడ్ వరదల్లో సర్వస్వం కోల్పోయిన బాధితులకు మన వంతు సహాయం చేద్దాం... మానవత్వాన్ని కాపాడుకుందాం... అనే కార్యక్రమంతో కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యూఐ పిలుపు మేరకు ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు షేక్ కరీం ఆధ్వర్యంలో విరాళాల సేకరణ కార్యక్రమం హిందూ కళాశాల వద్ద మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు, హోప్‌విన్ హాస్పిటల్ అధినేత డాక్టర్ షామా సుల్తానా, గుంటూరు కోవిడ్ ఫైటర్స్ అల్లా భక్షు, కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు సుధీర్ బాబు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కట్టా నాని, జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్, కాకాని యన మదల, కావూరి నాగేశ్వరరావు, ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షుడు తిరుమలరావు, నగర తూర్పు అధ్య క్షుడు సుమంత్, పశ్చిమ అధ్యక్షుడు మదన్, మీరా వలి, ఏసు, షారుక్, సాదిక్, పాల్గొన్నారు.

కన్నాకు శుభాకాంక్షలు తెలిపిన ధర్మచరణ్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: మాజీ మంత్రి, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఆయన నివాసంలో వేద సీడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ శుభాకాంక్షలు తెలిపారు. కన్నా లక్ష్మీనారాయణ పుట్టినరోజు సందర్భంగా నగరంలోని ఎత్తు రోడ్ నందుగల ఆంజనేయ స్వామి దేవాలయంలో జాగు మారుతి రామ్ కుమార్ అండ్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో కన్నా పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు, నాయకులు కన్నాకు శుభాకాంక్షలు తెలిపి దుశ్శాలువాతో సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని మాజీ మేయర్ కన్నా నాగరాజు, మారుతి రామ్ కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో జాగు శ్రీను కుమార్, భాను రమణకుమార్, చందు శేషగిరిరావు, మట్టిపూడి భవాని, ఉగ్గిరాల రాజా, నలకా శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ సీతారామయ్య బాధ్యతలు

విశాలాంధ్ర-శావల్యాపురం : శావల్యాపురం ఎంపీడీఓగా పేరుమీన సీతారామయ్య మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శీతారామయ్య ప్రకాశం జిల్లా కురిచేడు మండలానికి బదిలీపై వెళ్ళారు. బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓను కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన కొర్రపాటి కవిత చౌదరి ప్రకాశం జిల్లాకు బదిలీపై వెళ్లారు.

కార్యకర్తలకు అన్ని విధాల అండగా ఉంటా: ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : కిడ్నీ వ్యాధితో బాధపడుతూ గుంటూరు సాయి బాలాజీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ఆనందపేటకు చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త షేక్ సోహెబ్‌ను మంగళవారం ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ పరామర్శించారు. అన్ని విధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. చిన్న వయస్సులోనే ఇటువంటి వ్యాధికి గురికావడం తనకు ఎంతో బాధ కలిగించిందని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు అవసరమయ్యే సహాయాన్ని మంజూరయ్యేలా తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు. వైద్యులతో సోహెబ్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. జమీర్, ఉస్మాన్, మధురు ద్దీన్ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, V SASTRY BRAHMAJOYSULA (Old Name), S/o. Late BRAHMAJOSYULA SATYANARAYANA SASTRY, Resident of D.No.5-43, Meda Center, Nandivelugu Village, Tenali Mandal, Guntur District - 522306, Andhra Pradesh. I have changed my name as BRAHMAJOSYULA VENKATESWARA SASTRY (New Name) S/o. Late BRAHMAJOSYULA SATYANARAYANA SASTRY. Hereafter my name is known as BRAHMAJOSYULA VENKATESWARA SASTRY (New Name) S/o. Late BRAHMAJOSYULA SATYANARAYANA SASTRY.

CHANGE OF NAME

I, V H N R BRAHMAJYOSYULA (Old Name), S/o. BRAHMAJOSYULA VENKATESWARA SASTRY, Resident of D.No.5-43, Meda Center, Nandivelugu Village, Tenali Mandal, Guntur District - 522306, Andhra Pradesh. I have changed my name as BRAHMAJOSYULA RAGHAVENDRA SASTRY (New Name) S/o.BRAHMAJOSYULA VENKATESWARA SASTRY. Hereafter my name is known as BRAHMAJOSYULA RAGHAVENDRA SASTRY (New Name) S/o. BRAHMAJOSYULA VENKATESWARA SASTRY.

మహారాజశ్రీ మార్కాపురం అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో

MVOP 53/2022

దూదేకుల చిన్నముత్తు జాబి మరియు ఇతరులు - పిటీషన్లు

Vs

మాగమూరి కరిముల్లా మరియు ఇతరులు - రెస్పాండెంటు

To R2

గుడ్డేటి చంద్రమౌళి, తండ్రి కృష్ణారావు, డోర్ నెం. 31-104/2, శృంగారపు వనం, వినుకొండ గ్రామం, పల్నాడుజిల్లా.

పై నెంబరు MVOP పిటీషనర్లు మీపైన మరికొంతమంది పైన పైకోర్టునందు దాఖలు చేసి ఉన్నారు. ఈ ఓ.పి.నందు కోర్టువారి ద్వారా మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నాము. కావున కోర్టువారు పేపరు ప్రకటన ద్వారా MVOP నోటీసులు జారీ చేయమని ఆర్డర్ వేసియున్నారు. కావున మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్నయెడల పై కోర్టునందు 21-08-2024వ తేదీ ఉదయం 10.30గంలకు మీరు స్వయముగా కాని లేదా వకీలు ద్వారాగాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమందు విమర్శ చేసి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయటమైనది.

(కోర్టువారి ఉత్తర్వులతో)

వాయిదా తేది: 21-08-2024

ఎం. సుబ్బారెడ్డి, అడ్వకేట్, మార్కాపురం

ప్రతి నెలా పశు గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరాలు

విశాలాంధ్ర-బొల్లాపల్లి : ప్రతినెలా పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరాలను ఉచితంగా నిర్వహిస్తున్నట్లు పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పయ్యావుల శ్రీనివాస మూర్తి అన్నారు. మండలంలోని నాయుడుపాలెం, రైతు సేవా కేంద్రం పశు సంవర్ధక శాఖ, జిల్లా పశు గణాభి వృద్ధి సంస్థ, గుంటూరు వారి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల్లో వచ్చే గర్భకోశ వ్యాధి నివారణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే దానిపై ప్రతి నెలా అవగాహన సదస్సులు నిర్వహిస్తారని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చికిత్స శిబిరంలో 41 పశువులకు గర్భకోశ వ్యాధులు ఈ పరీక్షలు చికిత్స చేసి, సూడి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు వెల్లటూరు, గుమ్మనంపాడు పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

అతిసారతో ఇద్దరు మృతి

విశాలాంధ్ర-కారంపూడి: ఒప్పిచర్ల గ్రామంలో అతిసార వ్యాధితో ఇద్దరు మృతి చెందారు. చేపూరి కమలమ్మ (97) ఒప్పిచర్ల గ్రామంలో మృతి చెందగా, వంకాయలపాటి సత్యం(75) నర్సరావుపేట ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతు మృతి చెందారు. వారం రోజులుగా గ్రామంలో ప్రజలు అతిసారతో బాధపడుతున్నారు. నేటికి అతిసార అదుపులోకి రాకపో వడంతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. మంగళవారం రెండు కేసులు నమోదుకాగా ఇప్పటికి మొత్తం కేసులు 25కు చేరినట్లు వైద్య సిబ్బంది తెలిపారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురజాల ఆర్డీవో రమణకాంత్‌రెడ్డి తనిఖీ చేశారు. కేసులు నమోదు అవుతున్న ఏరియా మంచినీటిని పరీక్ష చేయించాలని సూచించారు. గ్రామంలో పారిశుధ్యం, మురుగు కాలువల పూడికను తీయించడం వంటి చర్యలు తీసుకోవాలని ఎంపిడివో సూచించారు. అతిసార అదుపులోకి వచ్చే వరకు గ్రామంలో వైద్యశిబిరాన్ని కొనసాగించాలన్నారు. తహశీల్దార్ బి.వి.ఆర్.సిహెచ్ ప్రసాద్, ఎంపిడివో జి.శ్రీనివాసరెడ్డి, సిహెచ్‌వో మల్లయ్య పాల్గొన్నారు.

బావిలోకి ట్రాక్టర్ బోల్తా.. ఒకరి మృతి

విశాలాంధ్ర-పెదకూరపాడు : 75 త్యాళ్లూరు గ్రామానికి చెందిన కొల్లి కోటిరెడ్డి కుమారుడు వెంకటరెడ్డి విద్యుత్ శాఖలో పనిచేస్తూ సెలవులో ఉన్నాడు. ప్రస్తుతం తమ్ముడు గోవర్ధనరెడ్డితో కలిసి వ్యవసాయ పనులు చేసుకుంటు న్నారు. చిన్న ట్రాక్టర్ ద్వారా సొంత వ్యవసాయ భూమిలో దుక్కి గుంటక తోలి డొంక రోడ్డులోకి ట్రాక్టర్ ఎక్కిస్తుండగా అదుపుతప్పి ప్రక్కనే ఉన్న వ్యవసాయ బావిలో పడింది. తమ్ముడు గోవర్ధన రెడ్డి మరికొందరు చూస్తుండగానే సంఘటన జరగడంతో అందరూ ఒక్కసా రిగా ఉలిక్కిపడ్డారు. వెంటనే అప్రమత్తమై గ్రామంలోకి కబురుచేసి ఇంజన్ల ద్వారా నీళ్ళు తోడటం ప్రారంభిం చారు. ట్రాక్టర్‌తో పాటు బావిలో పడిన వెంకటరెడ్డి మృతదేహాన్ని రాత్రి అతికష్టం మీద బయటకు తీశారు.

ఛాయాచిత్రాలకు అంతర్జాతీయ పురస్కారం



విశాలాంధ్ర-వినుకొండ: పట్టణానికి చెందిన ఛాయ చిత్రకారుడు కేసానపల్లి సుబ్బారావు తీసిన చిత్రాలకు అంతర్జాతీయ స్థాయిలో పురస్కారం లభించింది. ఈనెల 19న ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం పురస్కరించుకొని 2023- 24 ఏడాదికి సంబంధించి ది. ఇమేజ్ కొలీగ్ సొసైటి యూఎస్ఏ వారి ఫెలో ఐసిఎస్ (ఫిక్స్) వినుకొండ ఫోటోగ్రాఫర్ సుబ్బారావును వరించింది.

కార్మికులపై వేధింపులు తగదు: బూదాల

విశాలాంధ్ర-వినుకొండ: నియోజకవర్గంలో పనిచేస్తున్న స్వచ్ఛభారత్, మధ్యాహ్న భోజన కార్మికులను రాజకీయ వేధింపులకు గురి చేస్తూ "మా పార్టీ అధికారంలోకి వచ్చింది మీరు మానుకోండి మా వారిని మీరు చేస్తున్న వర్కు చేయించాలి' అని చెప్పి గ్రామాల్లో ఉన్న రాజకీయ నాయకులు వేధింపులు గురి చేస్తున్నారని మంగళవారం వారు ఎమ్మార్వో ఆఫీస్ వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులను రాజ కీయ పార్టీలు అధికారంలోకి వచ్చినప్పుడల్లా కార్మికు లను మార్చాలనుకోవడం తప్పు అన్నారు. వారికి మెరు గైన వేతనాలు ఇప్పిస్తూ పని భద్రత కల్పిస్తూ మీరు అదనంగా కార్మికుల్ని పెట్టాలనుకుంటే మీకు అధికారం ఉంది కాబట్టి సంబంధిత అధికారులతో పర్మి షన్లు ఇప్పించి ఉద్యోగాలు ఇప్పించా లన్నారు. పని చేస్తున్న కార్మికుడి పొట్ట కొట్టి మరొకరికి ఉపాధి చూపించటం మంచి పద్ధతి కాదన్నారు. జగన్మోహన్ రెడ్డి రాక్షస పాలన పోయి చంద్రబాబు పాల నలో కార్మికులు రక్షణ కల్పించి ప్రశాం తమైన జీవితాన్ని గడపాలని కార్మికులు ఎన్డీఏ కూటమికి ఓట్లేసి గెలిపించారని రాజకీయ నాయకులు అది గమనించాలని కోరారు. స్వయానా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇదే అంశాన్ని పదేపదే చెబుతున్నప్పటికీ కిందిస్థాయి నాయకులు కార్మికులను వేధించటం తగదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఊట్ల రామారావు, ధూపాటి మార్కు, సోమవరపు దావీదు, కొప్పెరపు మల్లికార్జున, ఆంజనేయులు, సుబ్బారావు, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

మినీ అమృత సరోవర్ కుంటను సందర్శించిన కేంద్ర నోడల్ అధికారి

విశాలాంధ్ర-దుర్గి: మండల పరిధిలోని గజాపురం శివారు మల్లికార్జున చెంచుగూడెం సమీపంలో జలశక్తి అభియాన్ పథకం కింద 1 ఎకరం విస్తీర్ణంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 6 లక్షల వ్యయంతో ఉపాధి కూలీలతో చేపట్టిన మినీ అమృత సరోవర్ కుంటను మంగళవారం కేంద్ర నోడల్ అధికారి, సంయుక్త కార్యదర్శి కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సాల్మన్ ఆరోక్యరాజ్ సందర్శిం చారు. ఈసందర్భంగా ఆయన కుంటకట్ట, కుంటకు నీటి పారుదల మార్గం, కుంటలో నీటి స్టోరేజిని పరిశీలించారు. అనంతరం కుంటకట్టపై పలు రకాల మొక్కలు నాటారు. నీటి సంరక్షణ కుంటను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తొలత కుంట వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. ముందు గా కేంద్ర నోడల్ అధికారి ఆరోక్యరాజ్ కు ఎంపిపి యేచూరి సునీత సాయి శంకర్ పలు శాఖల అధికా రులు స్వాగతం పలికారు. డ్వామా పీడీ జి.జోసెఫ్ కుమార్, ఎపీడీ సురేంద్ర, ఎంపీడీఓ గుప్తా, సీడీపీఓ సరళ, డ్వామా ప్లాంటేషన్ సూపర్ వైజర్ అమర్ జ్యోతి, అంగన్వాడీ సూపర్ వైజర్ నాగేంద్రమ్మ, ఈసీ రవీంద్ర, విఆర్వో కిరణ్, కార్యదర్శి వెంకటేష్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: నూజెండ్ల మండ లం ఉప్పలపాడు గ్రామం ఎస్టి యానాది కాలనీకి చెందిన గిరిజన మహిళ మేకల కోటమ్మ గుడిసెను రాజకీయ కక్షతో వైసిపి నాయకుడు తగుల పెట్టించడం అత్యంత హేయమని, అగ్నిప్రమాద బాధితురాలు కోటమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుం టుందని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక కొత్తపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అగ్ని ప్రమాద బాధితురాలు మేకల కోటమ్మకు శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వంట సామాగ్రి, దుప్పట్లు, బియ్యం, ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన మేకల కోటమ్మకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయాన్ని అంద జేయడంతో పాటు, ఇల్లు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. రాజకీయ కక్షలతో వైసిపి నాయకులు కొందరు పేదలపై ఇలాంటి దుచ్ఛెర్యలకు పాల్పడటం దుర్మార్గమని అటువంటి వ్యక్తు లపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో నూజెండ్ల మండలం టిడిపి నాయకులు రొడ్డా వీరాంజనేయ రెడ్డి,బత్తుల గోవిందరాజులు, గోవిందు నాయక్ గారు పాల్గొన్నారు.

కుంగ్ ఫూ, కరాటే పోటీల్లో
ఓవరాల్ ఛాంపియన్ న్యూ షావోలిన్ కుంగ్ ఫూ అకాడమీ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: విజయవాడ సాయి సెల్ఫ్ డిఫెన్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఫౌండర్ మాస్టర్ వెంకట్ ఆధ్వర్యంలో చెన్నుపాటి రామలింగయ్య మునిసిపల్ కార్పొరేషన్ ఇండోర్ స్టేడియంలో జాతీయస్థాయి కుంగ్ ఫూ, కరాటే పోటీలు ఇటీవల నిర్వహించారు. చిలకలూ రిపేట నుండి సి.ఆర్ క్లబ్ నందు నడుపబడుతున్న న్యూ షావోలిన్ కుంగూ అకాడమీ విద్యార్థులు, పోలిరెడ్డి పాలెం బ్రాంచి విద్యార్థులు పాల్గొని తమ సత్తా చాటారు. సి.ఆర్.క్లబ్ అకాడమీ నుండి 20 మంది విద్యార్థులు, పోలిరెడ్డిపాలెం బ్రాంచి నుండి 5 మంది విద్యార్థులు వివిధ కేటగిరిల్లో బంగారు, రజత పతకాలు సాధిం చారు. బ్రౌన్ బెల్ట్ స్పారింగ్ విభాగంలో సయ్యద్ మహ మ్మద్ తన్వీర్ ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకు న్నాడు. ఈ టోర్నమెంటులో మన చిలకలూరిపేట నుండి కటా విభాగంలో 18 బంగారు పతకాలు, 5 రజత పత కాలు, 2 కాంస్య పతకాలు సాధించారు. ఈ సంద ర్భంగా మంగళవారం సి.ఆర్. క్లబ్‌లో విజేతలైన విద్యార్థులకు అభినందన సభ కార్యక్రమం ఏర్పాటు చేశారు. మాస్టర్ బత్తుల విక్రమ్ మాట్లాడుతూ మార్షల్ ఆర్ట్స్ ఆత్మరక్షణకు సంబంధించిన విద్యను ఎంతోమంది. విద్యార్థులకు ఉచితంగా శిక్షణనిస్తూ తీర్చిదిద్దామని తెలియజేశారు. విజేతలైన విద్యార్థులకు క్లబ్ లోని పెద్దలు సాదినేని హనుమంతరావు, నర్రా కాళిదాసు, తనుబొద్ది హరిబాబురెడ్డి, మోదరన్ మహేష్, డా.లావు సతీష్, డా.వంశీకృష్ణ మక్కెన, స్వర్ణ శ్రీనివాస్ విద్యా ర్థులకు బహుమతులు అందజేసి వారిని అభినందిం చారు. ఈ కార్యక్రమంలో అకాడమీ చీఫ్ యస్.కె. దరి యావలి, మాస్టర్ యడ్ల సురేష్, పాలపాటి నాగరాజు, కొర్రపాటి రాంబాబు, ఇన్స్ట్రక్టర్స్ యస్.కె. రబ్బాని, యం.దుర్గా ప్రసాద్, కె.రాహుల్, బ్లాక్ బెల్టర్స్ సాకేత్, సుధీర్, ఖమ్మద్దీన్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

సంపద తయారీ కేంద్రాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-దాచేపల్లి: గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న సంపద తయారీ కేంద్రాలను సద్వి నియోగం చేసుకో వాలని డీఎల్ డీఓ గబ్రూనాయక్ ప్రజలను కోరారు. మంగళవారం ఆయన శ్రీనగర్, పొందుగల గ్రామాలను సందర్శించారు. అక్కడ నిర్మించిన తడి, పొడి చెత్త నుంచి సంపదను తయారు చేసే కేంద్రాలను సందర్శించారు. వాటి నిర్వహణ గురించి స్థానిక సర్పంచులు, కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్యంపై మెరుగైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయనతో పాటు ఎంపీపీ కందుల జాను, ఎంపీడీవో సాంబశివరావు, ఈఓపీఆర్డీ నాగేంద్ర రత్నం, శిక్షణ టీఓటీ మంగేశ్వరరావు తదితరులు ఉన్నారు.

పశువులకు గర్భకోశ వ్యాధి పరీక్షలు

విశాలాంధ్ర-శావల్యాపురం: పశు పోషకులు పశువుల గర్భకోశ వ్యాధులతో జాగ్రత్త వహించాలని పశు వైద్యాధికారి గణేష్ కమార్ అన్నారు. మండలంలోని శావల్యాపురం వైద్యశాల నందు రాష్ట్రీయ గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం నందు వేల్పూరు పశువైద్యాధికారి గణేష్ కుమార్, కారుమంచి పశువైద్యాధికారి గుణధీర్ పాల్గొని 32 గేదెలకు గర్భకోశ వ్యాధి పరీక్షలు చేసి మందులు, మినరల్ మిక్చర్ అందజే శారు. అలాగే 46 లేక దూడలకు నక్కల నివారణ మందులు పంపిణీ చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శావల్యాపురం వెటర్నరీ అసిస్టెంట్ బుల్లియ్య, సుందరయ్య, బలరాం, మేఘన, బ్రహ్మేశ్వరరావు, అబ్రహం పాల్గొన్నారు.

రైతులకు శిక్షణా తరగతులు

విశాలాంధ్ర-చిలకలూరిపేట: రైతులు యాజమాన్య పద్ధతులు పాటిస్తేనే వ్యవసాయం లాభసాటిగా ఉంటుందని జిల్లా వనరుల కేంద్రం డీడీఏ ఎం.శివకుమారి అన్నారు. చిలకలూరిపేట మండలం గోపాళంవారి పాలెంలో జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యం లో రైతులకు మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లాలన్నారు. ప్రస్తుతం ఖరీఫ్‌లో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. రైతులు అవసరం మేరకే ఎరువులు, పురుగు మందులు వాడుకోవా లన్నారు. డీఆర్సీ ఏవో ప్రవీణ్ మాట్లాడుతూ భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులు వినియోగించాలని రైతులకు సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఏవో టి శ్రీలత గ్రామ వ్యవసాయ సహాయకులు కె. సురేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

పేటలో దంచి కొట్టిన వాన

రోడ్లన్నీ జలమయం ... పిడుగుపాటుకు ఒకరి మృతి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: తీవ్ర ఉక్కపోతతో, మండే ఎండలతో ఉన్న వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. మంగళవారం మధ్యాహ్నం చిలకలూరిపేటలో పిడుగులు, ఉరు ములతో భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లని చెరువులను తలపింపచేశాయి. కాల్వల్లో నీరు పారక మురుగునీరు రోడ్లపైకి వచ్చి చేరింది. వాహన దారులు ఇబ్బందులు పడ్డారు. మండలంలోని పసుమర్రులో పిడుగుపాటుకు తన్నీరు నరసింహ రావు(88) అనే వ్యక్తి మృతి చెందినట్లు బంధువులు తెలిపారు.

DATE OF BIRTH CHANGE

I, No.15794640Y, Rank: NAIK, Name: VASU MELLEMPURI, S/o. M YERUKALAIAH, resident of D.No.74-2-118, 3rd Line, DS Nagar, Etukur Road, Guntur, Guntur District, Andhra Pradesh - 522003. In my service records my wife MELLEMPURI NAGA MALLESWARI'S date of birth was mentioned as 24-06-1994 instead of 16-08-1994 vide affidavit dated 13-08-2024 before the Notary. Hence I declare her correct date of birth is 16-08-1994 for all purposes.

డీజీపీని కలిసిన ఎమ్మెల్యే మాధవి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమల రావుని ఎమ్మెల్యే గళ్ళా మాధవి, టీడీపీ నాయకులు గళ్ళా రామచంద్రరావు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళగిరిలోని డిజిపి కార్యాలయంలో ద్వారకా తిరుమల రావుని కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పలు ముఖ్యమైన అంశాలపై డిజిపితో ఎమ్మెల్యే చర్చించారు.

భూ రికార్డుల గది తనిఖీ

విశాలాంధ్ర-దుర్గి: తహశీల్దార్ కార్యాలయంలోని భూ రికార్డుల గదిని మంగళవారం గురజాల రెవిన్యూ డివిజనల్ అధికారి జి.వి.రమాకాంత్ రెడ్డి తనిఖీ చేశారు. తహశీల్దార్ ఫణీంద్ర కుమార్‌తో ఆయన చర్చించారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం పెండింగ్ రికార్డులు, సిబ్బంది పనితీరు, ఎన్ని ఖాళీలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. త్వరలో జరబోయే రెవిన్యూ సదస్సులు, ఓటర్ల ప్రక్రియ పై చర్చించామని చెప్పారు. భూ రికార్డులకు సంబంధించి ఆన్లైన్‌లో డేటా పరిశీలించారు. తొలత దుర్గిలో ల్యాండ్ కన్వర్షన్ భూమిని పరిశీలించారు.

డయేరియా నివారణపై అవగాహన

విశాలాంధ్ర-నూజెండ్ల: మండలంలో వి-అప్పాపురం గ్రామ పంచాయతీలోని ఎస్సీ కాలనీ నందు గల ఎంపీపీ పాఠశాలలో స్వచ్ఛభారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ కంచర్ల సుబ్బరామయ్య ఆధ్వర్యంలో డయేరియా నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. సిహెచ్ఓ ద్రోణాదుల మనోహర్ జోషి ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ మన ఆరోగ్యం మన చేతిలోనే ఉందని విద్యార్థులకు తెలిపారు. ప్రతిరోజు భోజనానికి ముందు చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలని సూచించారు. ఇంటి శుభ్రతతో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పద్మ, ఉపాధ్యాయులు షేక్ ఎన్.రసూల్, ఆశా కార్యకర్త సలోమి, విద్యార్థులు పాల్గొన్నారు.

18న విగ్రహ పునఃప్రతిష్ఠా మహోత్సవం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఈ నెల 18న ఉదయం 9.05 నిమిషాలకు స్థానిక అరండల్‌పేట చంద్రయ్య నగర్‌లో వేంచేసియున్న కాలజ్ఞాన బ్రహ్మశ్రీ విరాట్ మద్విరాజ్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా జరుగుతుందని గుంటూరు పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు, ఆలయ కమిటీ నిర్వాహకులు కడియాల సుబ్బారావు పేర్కొన్నారు. గణపతి శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి, మాత ఈశ్వరీదేవి, ప్రియ శిష్యులు సిద్దయ్య విగ్రహాల ప్రతిష్ఠలు జరుగుతాయని వారు స్పష్టం చేశారు. ధ్వజము, విగ్రహాల పునఃప్రతిష్ఠ త్రయాహికము ప్రతిష్ఠ ప్రధానాచార్యులు బ్రహ్మర్షి ఆలూరి సుబ్రహ్మణ్య శర్మ శిష్య బృందం నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు. ముఖ్య అతిథులుగా కేంద్ర గ్రామీణ అభివృద్ధి కమ్యూనికేషన్స్ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు ఎమ్మెల్యేలు గల్లా మాధవి, మహమ్మద్ నజీర్, మాజీ డిప్యూటీ మేయర్ తాడిశెట్టి మురళీమోహన్, సింహాద్రి కనకాచారి, 52వ డివిజన్ కార్పొరేటర్ మల్లెబోయిన శ్రీవల్లి తదితరులు పాల్గొంటారని వారు పేర్కొన్నారు.

సామాజిక, ఆర్థిక అంతరాలు తొలగించాలి: సీపీఐ

విశాలాంధ్ర-ఈపూరు : దేశ ఆర్థిక వ్యవస్థకు మౌలిక సదుపాయాల అభివృద్ధి ఒక చోదకశక్తి అని సీపీఐ వినుకొండ నియోజకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రమైన ఈపూరులో సీపీఐ శాఖ సమావేశం మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ శాఖ సమావేశాలు పార్టీ పటిష్టతకు పునాది వేయడంతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను గ్రామస్థాయిలో ప్రజలకు వివరించేందుకు ప్రధాన భూమిక పోషిస్తాయన్నారు. సంబంధిత గ్రామాల్లో సదుపాయాలు కల్పించడంతో పాటు సామాజిక ఆర్థిక అంతరాలను తొలగించేలా అధికారులు దృష్టిసారించాలన్నారు. తాగు నీరు, పారిశుధ్యం, విద్య, వైద్యం, సామాజిక భద్రత, గ్రామీణ రోడ్లు, హౌసింగ్, విద్యుత్, వ్యవసాయ, వృత్తి నైపుణ్యం తదితర అంశాలకు ప్రాధాన్యం ఇచ్చి మెరుగుపరిచేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఊట్ల రామారావు, నాయకులు సూరే అప్పారావు, కొప్పురపు మల్లికార్జున, చిలకబత్తిన సత్యానందం, బందెల పేరయ్య, బందెల నాగమ్మ, పోలు తదితరులు పాల్గొన్నారు.

సికింద్రాబాద్ ప్యాసింజర్‌కు హాల్ట్ కల్పించాలి

సంతకాల సేకరణకు విశేష స్పందన

విశాలాంధ్ర-పెదకూరపాడు : రేపల్లె నుంచి సికింద్రాబాద్ వెళ్లే ప్యాసింజర్ రైలుకు పెదకూరపాడులో హాల్ట్ కల్పించాలని అరసం రాష్ట్ర కార్యదర్శి కె.శరచ్చంద్ర జ్యోతిశ్రీ, జిల్లా రైతు సంఘం సహాయ కార్యదర్శి దర్శి శేషారావు కోరుతూ సంతకాల సేకరణ చేపట్టారు. మంగళవారం వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో లగడ పాడు, పెదకూరపాడు, గారపాడు, హుస్సేనగరంలో ఉద్యమంలా సంతకాల కార్యక్రమం నిర్వహించారు. దీనికి సామాన్య ప్రజల నుంచి వ్యాపారులు దాకా, కార్మికుల నుంచి కర్షకులు దాకా, ప్రైవేటు ఉద్యోగుల నుంచి ప్రభుత్వ ఉద్యోగుల దాకా పెద్దఎత్తున స్పంది స్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపల్లె సికింద్రాబాద్ ప్యాసింజర్ రైలు పెదకూరపాడులో గతంలో హాల్ట్ ఉండేదని గుర్తుచేశారు. ప్రస్తుతం ఆ రైలు పెదకూరపాడులో హాల్ట్ ఎత్తివేశారు. రైల్వే రికార్డుల ప్రకారం పెదకూరపాడు రైల్వే స్టేషన్ నుంచి సికింద్రాబాద్‌కు రోజుకు సగటున 125 మంది ప్రయాణించినట్లు తెలుస్తుంది. మరలా ఆ ట్రైన్‌కి హాల్ట్ కల్పించాలని, పల్నాడు ఎక్స్‌ప్రెస్‌ను కూడా నిలుపుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు శ్రీనివాసరావు, మంచాల బాబు, కంకణాల అంకమ్మరాజు, తాళ్లూరు సాగర్ బాబు, చేకూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

జీవో 84తో మున్సిపల్ ఉపాధ్యాయులకు అన్యాయం : ఎస్టీయూ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: మున్సిపల్ స్కూల్స్, టీచర్స్‌ను విద్యా శాఖలో విలీనం చేస్తూ గత ప్రభుత్వం తెచ్చిన జీవో వల్ల మున్సిపల్ ఉపాధ్యాయులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఎస్టీయూ రాష్ట్ర డైరీ కమిటీ కన్వీనర్ పోటు శ్రీనివాసరావు అన్నారు. చిలకలూరిపేట పట్టణంలోని ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో మంగళవారం మాట్లాడుతూ అర్బన్ యంఈఓగా మున్సిపల్ సీనియర్ హెడ్మాస్టర్‌ను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మున్సిపల్ పాఠశాలలలో కూడా పై జీవో 117, 84 జీఓల ప్రకారము సర్దుబాటు చేస్తామన్నారు కానీ ఆ జీవోల ప్రకారం పోస్టులు అవసరమైన పాఠశాలలకు మంజూరు చేస్తూ ప్రమోషన్లు ఇవ్వడం మాత్రం చేయలేదన్నారు. ప్రమోషన్స్ ఇస్తే ఏ మున్సిపాలిటీలోని ఉపాధ్యాయులు అక్కడ పదోన్నతులు పొందడం జరుగుతుందని వెల్లడించారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ప్రమోషన్లు కల్పిస్తే వేలాది మంది సీనియర్ టీచర్లకు మేలు కలుగుతుందనీ అన్నారు. మునిసిపల్, కార్పొరేషన్ ఉపాధ్యాయులను అదే మున్సిపాలిటీ, కార్పొరేషన్‌లో సర్దుబాటు చేయాలనీ మునిసిపల్ ఉపాధ్యాయులు కొరత ఉన్న చోట అకాడమిక్ ఇన్ స్ట్రక్టర్లను నియమించాలనీ ప్రభుత్వం శ్వాశత ప్రాతిపదికన రేషనలైజేషన్ చేసి పోస్టులు మంజూరు చేసి సర్దుబాటు చేయాలనీ ఆ తర్వాత నే సర్దుబాటు ప్రక్రియ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా కార్యదర్శి వినుకొండ అక్కయ్య, పట్టణ అధ్యక్షులు మేకల కోటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి వడ్లాన జయప్రకాష్, షేక్ జమీర్ బాషా షేక్ ఫరిశా, యన్ కాలేషా, అంకమ్మరావు వెంకటస్వామి ఏడుకొండలు సాగర్ బాబు సొంల నాయక్ అట్లూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

డివిజన్‌లో ఎమ్మెల్యే పర్యటన

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: స్థానిక 25వ డివిజన్ లోని లక్ష్మీ నగర్ కాలనీ (లాల్ పురం రోడ్డు) నుండి ఎమ్మెల్యే గళ్ళా మాధవి మంగళవారం పర్యటనను ప్రారంభించారు. జోసఫ్ నగర్, పట్టంశెట్టి వెంకటేశ్వరావు కాలనీ, గాంధీ నగర్, పోలీస్ కాలనీలో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భముగా మురుగునీరు రోడ్ల మీద నిలిచి ఉండటం పై తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. జోసఫ్ కాలనీలో ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరిగి విషసర్పాలు సంచరిస్తున్నాయని ప్రజలు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. జోసఫ్ నగర్‌లో నిరుపయోగంగా ఉన్న "ది సిటిజన్ రిసోర్స్ సెంటర్"కు మరమ్మత్తులు చేయించి ప్రజాప్రయోజనాల కోసం ఉపయోగించుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. జోసఫ్ కాలనీలో ఓ స్థలంలో వర్షపు నీరునిలిచి, చెరువును తలపిస్తున్న ప్రాంతాన్ని గళ్ళా మాధవి సందర్శించి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ సమస్య అత్యవసరంగా పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో గాలం వెంకటేశ్వర్లు, కదిరి సంజయ్, రాజు, చెంబేటి మణి కుమారి, వేముల శ్రీను పాల్గొన్నారు.

అత్యధిక వడ్డీరేటు పొందిన ఖాతాదారులు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక కొత్తపేట లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 'సమృద్ధి పథకం'లో కోటి రూపాయలు విలువ గల ఖాతాలను తెరిచారు. ఈ పథకంలో 333 రోజులు బ్యాంకులో పొదుపు చేసిన సీనియర్ సిటిజనులకు అత్యధిక వడ్డీ రేటు (8.15 శాతం) బ్యాంకు అందిస్తుందని బ్యాంకు రీజినల్ హెడ్ సయ్యద్ జవహర్ తెలిపారు. స్థూల ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా వడ్డీ రేట్లు భవిష్యత్తులో తగ్గడానికి అవకాశం లేకపోలేదని, పొదుపుదారులు ఈ చక్కని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. తొలుత రీజినల్ హెడ్ సయ్యద్ జవహర్ కేక్ కట్ చేసి ఖాతాదారులకు పంచిపెట్టారు.

బీసీలపై జగన్ కపట ప్రేమ

విశాలాంధ్ర-చిలకలూరిపేట: బీసీలపై జగన్ ది కపట ప్రేమని, బీసీలపై ప్రేమను జగన్ ప్రచారానికే పరిమితం చేస్తే, కూటమి ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి పలు పథకాలు చేపట్టనున్నదని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజీ చెప్పారు. మంగళవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజీ మాట్లాడుతూ బీసీలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేలా... సొంత కాళ్లపై నిలబడేలా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నదని వెల్లడించారు. .మాట్లాడితే నా బీసీలు అంటూ ఊదరగొట్టే జగన్.. ఆ వర్గాలకు చేసిందేమీ లేదని బాలాజీ విమర్శించారు.

విద్యార్థుల్లో స్ఫూర్తికి ఏఐఎస్ఎఫ్ కృషి అభినందనీయం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: సాంస్కృతిక ప్రతిబింబం నాట్యమని ఏఐఎస్ఎఫ్ విద్యార్థినీల విభాగం రాష్ట్ర కన్వీనర్ నవ్య చెప్పారు. ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవంను పురస్కరించుకొని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన నియోజకవర్గ స్థాయి క్రీడా, సాంస్కృతిక వేడుకలు సోమవారంతో ముగిసాయి. ఇందులో భాగంగా చివరి రోజు సీపీఐ కార్యాలయంలో విద్యార్థులకు డ్యాన్సు పోటీలు సోలో, గ్రూపు విభాగంలో నిర్వహించారు. ఈ పోటీలకు న్యాయనిర్ణేతగా డాన్స్ మాస్టర్ రవి వ్యవహరించారు. చిన్నారుల నృత్య ప్రదర్శలు ఆకట్టుకున్నాయి. పోటీల అనంతరం నిర్వహించిన బహుమతి ప్రధాన సభకు నవ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో స్ఫూర్తిని నింపటానికి, వారి మధ్య పోటీ తత్వాన్ని పెంచాలనే ఉద్దేశంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో క్రీడా, సాంస్కృతిక పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక, సాంస్కృతిక, క్రీడలతో పాటు అన్ని రంగాలపై అవగాహన పెంచుకుని ఆల్ రౌండర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీపీఐ ఏరియా ఇన్‌ఛార్జి నాగబైరు రామసుబ్బాయమ్మ, ప్రముఖ న్యాయవాది ఆర్ వెంకటేశ్వర్లు(ఆర్వీ), రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు తాళ్లూరి బాబురావు, ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి బైరపట్నం రామకృష్ణ, నాయకులు ఆరాధ్యుల రామకృష్ణ, నాయుడు శివకుమార్, చౌటపల్లి నాగేశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ ఇన్‌ఛార్జి బి భగత్‌సింగ్, ఏఐఎస్ఎఫ్ ఏరియా అధ్యక్షుడు మేకపోతుల నాగేశ్వరరావు, కార్యదర్శి తలాని డాపి,. నాయకులు ఎం సాయినాయక్, మధు, లోకేష్‌నాయక్, పి గోపి, సాహిత్, జాన్‌వెస్లీ, మంజుల, గౌతమి, ఉపాధ్యాయులు ఏఎంజీ రాజు, షేక్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.